అమృతాంజనము
నొప్పులకు
దివ్యామృతము

ఆంధ్రపత్రిక

ప్రెసిడెంట్
హెరాయిల్, స్నో, టాల్కం పౌడర్
RATHOD TRADING CO., MADRAS

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 93 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 3-7-1958 Reg. No. M. 1118 6 పుటలు 7 నయాపైసలు

జులై నెలాఖరు దాకా విద్యార్థులకు పాఠ్యగ్రంథాలు లభించవు

'చౌదరీ గులాం అబ్బాస్‌ను అపటం మంచిదైంది'

లేకపోతే తీవ్ర పరిణామాలు సంభవించేవని పంత్ హెచ్చరిక

ఫిరోజ్‌పూర్, జులై 1: "యుద్ధవిరమణహద్దు దాటి కాశ్మీర్‌లో ప్రవేశించకుండా పాకిస్తాన్ అధికారులు, చౌదరీ గులాం అబ్బాస్‌ను అతని అనుచరులను ఆపివేయటం మంచిదైంది. లేకపోతే తీవ్రపరిణామాలు సంభవించి ఉండేవి" అని యిక్కడ ఒక బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తూ, దేశీయాంగమంత్రి పండిత గోవిందవల్లభపంత్ హెచ్చరించారు.

తమ ప్రసంగంలో పండిత పంత్ ఇంకా ఈవిధంగా తెలియజేశారు:

'ఏ దేశమైనప్పటికీ, భారత భూభాగాన్ని బలవంతంగా ఆక్రమించాలని ప్రయత్నించేటట్లయితే, అలాంటి యత్నాన్ని మూకుమ్మడిగా నిరోధిస్తాము. కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగం. పాకిస్తాన్ అన్నా, పాకిస్తాన్ ప్రజలన్నా భారతదేశానికి పూర్తి సుహృద్భావం వుంది. అయితే వచ్చీపచీక్కు అంతా అక్కడి రాజకీయవాదుల్లో వెవుంది. తమ స్వార్థంకొద్దీ వారు లేని పోని తగాదాలు లేకలేపి, ప్రజలను తప్పుదోవన పెడుతున్నారు అని పండిత పంత్ అన్నారు.

[illegible] కాల్పులు [illegible]

పాకిస్తాన్‌లో మూణ్ణాళ్ల ముచ్చట ప్రభుత్వాలు

'పాకిస్తాన్ నాయకులు యిప్పుడు యదార్థాన్ని తెలుసుకుని, తమదేశాన్ని పక్కదోవపట్టకోటానికి ఆలోచిస్తారని ఆశిస్తున్నాను. పాకిస్తాన్ స్వతంత్రతపై 11 సంవత్సరాలు అయినప్పటికీ అక్కడ ఇంతవరకూ ఎన్నికలే జరుగలేదు. అటు కేంద్రంలోగానీ, ఇవతల రాష్ట్రాల్లోగానీ పట్టుపని పదిహేళ్ళు అధికారంలోవున్న మంత్రివర్గమే లేదు. పాకిస్తాన్ మంత్రివర్గాల పరిస్థితి మూణ్ణాళ్ళముచ్చటగా ఉన్నది.

పాకిస్తాన్‌లాగానే యింకా అనేక దేశాలుగూడా నానా గొడవల్లో పడికొట్టుమిట్టాడుతున్నాయి. ఈ దేశాల్లో ప్రభుత్వాలు రానూ, పోనూ పరిపాటౌతున్నది. పరిపాలన నానా రభసగా తయారవుతున్నది. కాని భారతదేశంమాత్రం శాంతి, పురోగమనతి, అభివృద్ధి పంథాన్ని అనుసరిస్తూ, సుస్థిరంగా నిలబడివుంది.

ఇచ్చిన స్వేచ్ఛను లాక్కుంటున్నారు

కొన్నికొన్ని దేశాలు ప్రజలకు ఇచ్చిన స్వేచ్ఛను తిరిగి లాక్కుంటున్నాయి. హంగరీ, పోలెండ్ దేశాల్లో, వచ్చిన స్వాతంత్ర్య దిద్యమాలను పడిగొట్టారు. గూడు పుచ్చులు వికసించాలన్న నినాదం యీనాడు మట్టికొట్టుకొనిపోయింది. స్టాలినిజమ్ తిరిగి తల ఎత్తుతున్నది.

శాంతియుతంగా పోరాటాన్ని సాగిస్తూనే యిటీవలనే వాగ్దానం చేసిన భారత కమ్యూనిస్టులు, తమ పంథాను మార్చుకొన్నట్లు యిటీవలి సంఘటనలు స్పష్టం చేశాయి. ఇవి నాగి హత్యకు నిదర్శనము."

జాతీయవిశ్వాసాన్ని సాధించాలని విజ్ఞప్తి చేస్తూ, ఈ యుగంలో నినాదాలు, ఊరేగింపులు, వేదిరింపులకు తావులేదనీ ప్రేమ, త్యాగాలవల్లనే ప్రజల అభిమానాన్ని మార్చగలవాలనీ పండిత పంత్ స్పష్టం చేశారు. అంతేగూడా విధి విరామం లేకుండా గట్టిగా పని చేయాలనీ, వివిధ కులాలు, భాషలు, ప్రాంతాలవారి మధ్య ఏవిధమైన తగాదాలు రాకూడదనీ తెలియజేశారు. యువతలను ఏదో పనిచేయటానికి పిలిచారు. యువతలో మనకి ఏర్పాటు అభిప్రాయ భేదాలు కలవప్పటికీ, వాటిని సామరస్యంతో సమస్యగ పరిష్కరించుకోవాలి' అని మంత్రి కోరారు.

తిరువాంకూర్ పంజాబ్‌లో ప్రాంతీయ సిద్ధాంతము, భాషా వివాదాలను ముద్దుపెట్టి, బహుకాలం మంత్రిపాలు జరిపిన నీలాట పరిష్కారం కుదిరిందనీ, ఏదైనా మార్పు అవసరమైతే ఉభయ పక్షాల వారు పరస్పర అంగీకారంతో దానిని తీసుకొనిరావాలనీ పండిత పంత్ సూచించారు.

హిందువులు, సిక్కులమధ్య ఎలాటి భేదం లేదంటూ, జలియన్‌వాలాబాగ్ దురంతాలలో ఉభయులు తమ రక్తాన్ని ధారపోశారనీ, అలాంటి వారు ఇప్పుడు స్వల్ప విషయాలపై తమకాలాన్నీ, శక్తినీ వృథా చేయటం ఉచితము

(4వ పేజీ చూడుడు)

అందాకా ఉపాధ్యాయులు వ్యాకరణ పాఠాలతో కాలక్షేపం

ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్న ఫలితంగా నెలా పదిహేను రోజులు ఆలస్యం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జులై 2: ఆంధ్ర జిల్లాలలో మూడవ ఫారంవరకూ, తెలంగాణా జిల్లాలలో పదవ తరగతివరకూ, పాఠ్యగ్రంథాలు ఈ నెలాఖరుదాకా విద్యార్థులకు సరఫరా కాకపోవచ్చని అధికారవర్గాలద్వారా తెలిసింది.

మామూలుగా జూన్ 15 తేదీనాటికి పాఠ్యగ్రంథాలు సరఫరా కావాలి; ప్రతి ఏడూ పదిహేను రోజులు ఆలస్యమవుతుంటే, ఈ ఏడాది ఆలస్యం లేకుండా చేయాలని విద్యాశాఖవారు ప్రయత్నించారు. ఫలితం ఏటా పదిహేనురోజులే ఆలస్యమైతే, ఈ ఏడు నెల పదిహేనురోజులు ఆలస్యమైంది.

మరి ఈ నెలాఖరుదాకా ఉపాధ్యాయులు ఏం చేయాలి? వ్యాకరణం పాఠాలు కథలు చెప్పుకుంటూ కాలక్షేపం చేయవలసివుంటుంది. లేదాతమకు తోచిన పాఠాలేమైనా చెబుతారట.

ఆలస్యానికి కారణం

ఈ ఆలస్యానికి ఒకటి కాదు, అనేక కారణాలు చెబుతున్నారు. ఆ పనులు పాఠ్యగ్రంథ నిర్ణయ సంఘము వారు గతి ఆకోబురులోనే సమావేశం కావలసి ఉండగా, వారు ఇంచుమించు మూర్చి దాకా సమావేశం కాలేదు. వారు నిర్ణయం చేయడానికి వచ్చిన పుస్తకాలలో, కొలుగు సంస్థల పేరిట ఒక పెద్ద మనిషి చాలా పుస్తకాలు పంపాడట. పుస్తకాలు ఎన్నిక అయ్యేసందర్భంలో ఆ సంస్థల తెలుగు పుస్తకాలే చాలా వచ్చినందున, ఈ ఎంపికి ప్రభుత్వ దృష్టికి వెళ్ళింది. ఈ వ్యవహారంమీద విచారించవలసిందిగా వేణుశేశ్వర విద్యాలయ ఉపాధ్యక్షుడ్ని ప్రభుత్వం నియమించింది. ఆయన ఆ సంస్థల కాలుగు సంస్థల పేరిట పుస్తకాల పంపిణా ఆ పుస్తకాలన్నీ [illegible] గా పరిశీలించాలని నిర్ణయించి తెలుస్తోంది.

ఇక పుస్తకాల ప్రచురణసంస్థకు సానిన రాయబారాలు జూన్ 26 తేదీన ఒక ఒప్పందంతో ముగిసింది. ఒక తప్పను ప్రభుత్వం సరిదిద్దిగానూ సమీక్షం అక్రమాలు జరిగి తుదకు బుడుగు తెరచిచాలా రోజులయినా, పాఠ్యగ్రంథాలు లభించక విద్యార్థులు, ఉపాధ్యాయులు గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోవలసి వస్తే పరిస్థితి వచ్చింది.

పుస్తకాలు లేనందున ఉపాధ్యాయులు వ్యాకరణం చెప్పేవారు వ్యాకరణం చెబుతున్నారు. రోజల్లా వ్యాకరణం చెప్పడం అన్నితరగతుల్లో సాధ్యంగాదు కాబట్టి కొందరు ఉపాధ్యాయులు, పిల్లల్ని అల్లరి చేయకుండా ఆడుకోమంటున్నారు.

ఈసందర్భంలో అంతా మాసి విద్యాశాఖవారు వచ్చే యేటి పుస్తకాలు, ఈ ఆగస్టులోనే పరిష్కారం కావాలని, అందునిమిత్తం ఏర్పాటు జరగాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది.

ఈ ఏడాదికి ఇంత ఆలస్యమైంది. వచ్చే ఏడు ఎంత త్వరగా పుస్తకాలు అందజేస్తారో చూడాలి.

తెలంగాణాలో పాఠ్యగ్రంథాల నిర్ణయం

ప్రచురణ కర్తలకు ప్రభుత్వ సూచన

తెలంగాణా ప్రాంతములో పాఠ్యగ్రంథాల నిర్ణయంకోసం, పుస్తకాలు పంపదలచుకొన్న వారు జులై 15 తేదీలోగా పంపాలని, అదే ఆఖరు గడువు కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

ఆ ప్రకటనలో ఇలావుంది:

"తెలంగాణాలో పుస్తక ప్రచురణకర్తలుగా నమోదైనవారు పాఠ్యగ్రంథాల నిర్ణయంకోసం పంపే పుస్తకాలన్నింటిని, ముందు ఆంధ్ర ప్రదేశ్ పాఠ్యగ్రంథ నిర్ణయ సంఘం పరిశీలిస్తుంది. ఆ తరువాతనే అడ్వాక్ సంఘ పరిశీలనకు పడతాయి. 1959-60 విద్యా సంవత్సరానికి, ఈ సంఘం నిర్ణయించవలసిన పాఠ్యగ్రంథాల విషయంలో ఈ ఆ పద్ధతి అనుసరించడం మనుతుంది. పాఠ్యగ్రంథ నిర్ణయ సంఘానికి పుస్తకాలు పంపదలచుకొన్నవారు తేదీ జులై 15 లోగా పంపాలి."

జార్జ్, జులై 1: విదేశీ రాయబారులు ప్రయాణంపై విధించిన నిషేధాన్ని బెల్జియం ప్రభుత్వం నేడు రద్దు చేసింది.

పత్రికా రచయితల వేతన సంఘం

బొంబాయి, జులై 1: పత్రికా రచయితల వేతన నిర్ణయం విషయమై రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్సు కింద భారత ప్రభుత్వం నియమించిన సంఘం, సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా యీ వేతన నిర్ణయ సమస్యను తిరిగి కొత్తగా పరిశీలించాలని, భారతీయభాషల వార్తాపత్రికా సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. ఆర్. భట్ సూచించారు.

వార్తాపత్రికా విచారణ సంఘ సూచనలను అనుసరించి, చిన్న చిన్న పత్రికలకు. ఒకసారి పత్రికలకు ప్రభుత్వం సహాయం చేసిందేమో లేదన్నారు. పత్రికా ప్రకటనల ద్వారా ప్రభుత్వం ఇచ్చే సొమ్ము పెద్ద పెద్ద పత్రికలకు, పోతున్నదని శ్రీ భట్ తెలిపారు.

కాలువల నీటి వివాదం

ఢిల్లీలో ప్రపంచ బ్యాంకు బృందం చర్చలు

న్యూఢిల్లీ, జులై 1: భారతదేశం తమ కాలువలకు నీటి సరఫరాను నిరోధించిందంటూ, పాకిస్తాన్ చేసిన ఆరోపణలపై పరిస్థితిని స్వయంగా దర్యాప్తు చేయటంకోసం యిక్కడికి వచ్చిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు శ్రీ యల్. బెంగ్టన్, సరీ కెల్మ్ గిస్నెన్, జనరల్ విలర్‌లు, భారత నీటి పారుదల విద్యుచ్ఛక్తిశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ యస్. డి. గులాటీని కలుసుకొని చర్చలు జరిపారు.

గెజెట్‌లో అనధికార బిల్లుల ప్రచురణ

ఉత్తర్వు చేసే అధికారం సభాపతికి లేదు

హైదరాబాదు, జులై 1: అనధికార బిల్లులను ప్రతిపాదించడానికి శాసనసభ అనుమతించేముందు [illegible] గెజెట్‌లో ప్రచురించమని ఉత్తర్వు చేసే అధికారం శా[illegible] సభాపతికి లేదని సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు [illegible] ఆంధ్రప్రదేశ్ శాసనసభలో చెప్పారు.

అనధికార బిల్లులను [illegible] పెట్టడానికి అనుమతి ఇవ్వమని కోరుతూ [illegible] ప్రతిపాదించిన తీర్మానంపై చర్చలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య అధికారపక్షానికి సహకారంగా సభాపతి పైవిధంగా చెప్పారు.

దుకాణాలు వాణిజ్యసంస్థలపట్టాన్ని (షాప్స్, ఎస్టాబ్లిష్‌మెంట్సుదిటం) సవరణచేయడానికి శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లు ప్రతిపాదించడానికి అనుమతి ఇవ్వమనికోరుతూ స్వతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఆ తీర్మానం ప్రవేశపెట్టారు. ఆర్థికశాఖ మంత్రి శ్రీ కొసు బ్రహ్మానందరెడ్డి దానిని ప్రతిఘటించారు.

పార్లమెంటులో అనుసరిస్తున్న సంప్రదాయాలు వివరిస్తూ, అనధికారబిల్లులను ప్రతిపాదించేదశలో ప్రభుత్వం వాటిని సాధారణంగా ప్రతిఘటించడం లేదని శ్రీ సుందరయ్య చెప్పారు. అసాధారణమైనపరిస్థితులలోమాత్రమే ప్రతిపాదించే దశలోనే అనధికార బిల్లులను ప్రతిఘటించడం కద్దు. పార్లమెంటులో ప్రతిపాదనకు అనుమతి కోరినదశలోనే ప్రభుత్వం అనధికార బిల్లులను ప్రతిఘటించనందర్భాలు గడిచిన సంవత్సరాలలో రెండు మూడుకన్న లేవు. కాని శాసనసభలో ఒకసారుతున్నది దానికి భిన్నంగా ఉన్నది. ప్రతిపక్షం వారు ఏ బిల్లు ప్రతిపాదించి నప్పటికీ ప్రతిపాదనకు అనుమతికోరి దశలోనే ప్రభుత్వం ప్రతిఘటిస్తూ ఉన్నదని శ్రీ సుందరయ్య చెప్పారు.

శ్రీ సుందరయ్య ఇంకా ఇలా చెప్పారు: "ఈ బిల్లును ప్రచురించిన తరువాత శాసనసభలో పరిశీలనకు వచ్చినప్పుడు ప్రభుత్వం దానిని ప్రతిఘటించవచ్చు. శాసనసభలో అత్యధిక సంఖ్యాక సభ్యులబలం ఉన్నకారణంచేతనే ప్రతిపక్షంవారు ప్రతిపాదించిన బిల్లుల విషయంలో ప్రభుత్వం ఇలాంటి వైఖరి అవలంబిస్తున్నది." ఏబిల్లు అయినా గెజెట్‌లో ప్రచురించమని ఆదేశించే అధికారం సభాపతికి ఉన్నదని శ్రీ సుందరయ్య చెప్పారు.

సహేతుకమైనది కాదు

ఈ అభిప్రాయ సహేతుకమైనది కాదని రెవన్యూశాఖ మంత్రి శ్రీ కొత్త వెంకటరావు చెప్పారు. శాసనసభ నిబంధనావళిలో లేనిపద్ధతి అవలంబించినని ప్రభుత్వాన్ని నిర్బంధించే అధికారంఎవరికీ లేదు. నిబంధనావళి సమీక్షించి ప్రతిపాదనకు శాసనసభ అనుమతి ఇవ్వడానికి ముందు అనధికారబిల్లులను గెజెట్‌లో ప్రచురించడానికి అవకాశం లేదని శ్రీ వెంకటరావు అన్నారు.

తన అభిప్రాయ పరిశీలనయినదని చెబుతూ సభాపతి తీర్పు చెప్పాలని శ్రీ సుందరయ్య కోరారు.

శాసనసభ నిబంధనావళికి లోనుకటుపడి ఉండాలని సభాపతి శ్రీ కాళేశ్వరరావు చెప్పారు. నిబంధనావళి ననుసరించి శాసనసభలో ప్రతిపాదించడానికి అనుమతికోరుతూ తీర్మానం ప్రవేశపెట్టకుండానే ప్రభుత్వ బిలులను గెజెట్‌లో ప్రచురించమని ఉత్తర్వు చేసే అధికారం తనకు ఉన్నదని ఆయన అన్నారు. కాని అనధికార బిల్లుల విషయంలో మాత్రం తనకు అలాంటి అధికారమేమీ లేదని శ్రీ కాళేశ్వరరావు చెప్పారు.

బిల్లు లక్ష్యాలు

అంతకుముందు బిల్లు లక్ష్యాలు వివరిస్తూ ప్రభుత్వం చాలా దుకాణాలకు వాణిజ్యసంస్థలకు చట్టం వర్తించకుండా మినహాయిస్తున్నదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య చెప్పారు. అలాంటి మినహాయింపులవల్ల చట్టం లక్ష్యాలు నెరవేరడం లేదు. శాసనసభ అనుమతించిన సందర్భాలలోమాత్రమే అవిధంగా మినహాయింపడానికి తన బిల్లు అవకాశం కల్పిస్తున్నదని శ్రీ గోపాలకృష్ణయ్య చెప్పారు. బిరిఫ్ చెసాయజమానులు జారీచేసే ఉత్తర్వులపై ఉద్యోగులు అప్పీలు చేసుకోవడానికి, కాజువల్ లీవ్ రోజుల సంఖ్య పెంచడానికి కూడా తన బిల్లు అవకాశం కల్పిస్తున్నదని ఆయన వివరించారు.

సమన్వయపరచే చట్టం

ఆయన తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ఈ సందర్భంలో అమలులో ఉన్న చట్టాలు సమన్వయపరచడానికి ప్రభుత్వం ఒక బిల్లు ప్రవేశపెట్టదలుస్తున్నదని ఆర్థిక శాఖమంత్రి శ్రీ కొసు బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనలు కొన్నటికి సవరించడం కూడా జరుగుతుంది. సవరణబిల్లు ముసాయిదాను ప్రస్తుతం న్యాయశాఖ పరిశీలిస్తున్నది. కేవలం ప్రతిపక్షంవారి బిలులు ప్రతిఘటించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ బిల్లును ప్రతిఘటించడం లేదని, ఈ సందర్భంలో ప్రభుత్వం తనచర్య జరుపుతున్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

శ్రీ గోపాలకృష్ణయ్య తీర్మానాన్ని శాసనసభ శ్రీ నిలుపుచేసింది. తీర్మానానికి అనుకూలంగా 42 మంది సభ్యులు, ప్రతికూలంగా 87 మంది ఓటు చేశారు. ఒకరు తటస్థంగా ఉన్నారు.

లెబనాన్‌కు సైన్యాలు పంపేందుకు అమెరికా సంసిద్ధత

ప్రపంచయుద్ధం వచ్చినా లెక్కచేసేదిలేదని ప్రకటన

డెట్రాయిట్, జులై 1: అవసరమైతే లెబనాన్‌కు సైన్యాలను పంపేందుకు అమెరికా సిద్ధంగా ఉన్నదనీ, ఈ విషయంలో ప్రపంచయుద్ధం వచ్చినానిలే లెక్కచేసేది లేదనీ అమెరికా సేనాధిపతుల మండలి అధ్యక్షుడు జనరల్ నాథన్ ట్వైనింగ్ నేటిరాత్రి ఇక్కడ ప్రకటించారు.

లెబనాన్ తిరుగుబాటులో జోక్యం చేసికొన్నప్పుడు అమెరికా సైన్యాలు అణ్వస్త్రాలను ఉపయోగించే విషయంపై ఆయన సందేహంవెలిబుచ్చారు. లెబనాన్‌లో అమెరికా జోక్యంవల్ల ప్రపంచయుద్ధం సంభవిస్తుందని తాము భావించడం లేదన్నారు.

మిచిగాన్ వైమానికక్లబ్ ఏర్పాటు చేసిన పనూ వేశంలో ఖండాంతర భేధులు, అంతరిక్షయుగం గురించి మాట్లాడేందుకు జనరల్ ట్వైనింగ్ ఇక్కడకు వచ్చారు.

నేటిరాత్రి ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, అవసరమైతే లెబనాన్‌కు అమెరికా సైన్యాలను పంపుతుందని తెలిపారు. ఈ విషయంలో అనుమానం అనేది లేదనీ, ఎలాంటి ఫలితానికైనా - ప్రపంచయుద్ధమైనా సరే, ఇప్పటినుండి పరిమితయుద్ధమైనా సరే - అమెరికా సిద్ధంగా ఉన్నదనీ ఆయన అన్నారు.

లెబనాన్‌లో అధ్వాన్న పరిస్థితి

బీరూట్, జులై 1: లెబనాన్‌లో రోజు రోజుకూ పరిస్థితి అధ్వాన్నమౌతోంది. అమెరికా, బ్రిటన్, ఇతర పాశ్చాత్యదేశాలవారు తమ పౌరులను లెబనాన్ అధ్యక్షుడు చామాన్ నేడు పిలిపించి, ఈ పరిస్థితిని వివరించినట్లు తెలిసింది.

మూడురోజులలోగా భద్రతా మండలి సమావేశాన్ని ఏర్పాటుచేయడానికి పూనుకొనవలసిందని ప్రస్తుతం న్యూయార్క్‌లోఉన్న లెబనాన్ విదేశాంగమంత్రి ఫ్రాన్సిస్ మారిక్‌కు శ్రీ చామాన్ నిన్న రాత్రి ఫోన్‌ద్వారా తెలిపాలనికూడా తెలిసింది. ఈ మండలి సమావేశాన్ని ఏర్పాటుచేసేందుకు సమితి కార్యదర్శి శ్రీ హామర్ షెల్డ్ స్వయంగా పూనుకోవడం మంచిదని తాను భావిస్తున్నానని, కాని ఇలాంటి ప్రయత్నం ఏదీలేకపోతే ఇందుకు లెబనాన్ ప్రతినిధివర్గం నేడే తగు సమాధానం చేయవలసిందనీ అధ్యక్షుడు తెలిపారు.

కమల్ జంబ్లట్ నాయకత్వంలోని తిరుగుబాటుదార్లకు, ప్రభుత్వ సైన్యాలకు మధ్య తీవ్రపోరాటం సాగుతోంది. బీరూట్ విమానాశ్రయాన్ని స్వాధీనంచేసికోవాలని తిరుగుబాటుదారు ప్రయత్నిస్తున్నారు. ఈ విమానాశ్రయానికి దగ్గరగా సమితి పర్యవేక్షకబృందం కేంద్రస్థానం ఉంది.

షెమ్లన్ ప్రాంతాన్నిగురించి స్పష్టమైన సమాచారం తెలియజేయలేదు. ఇక్కడికొండ ప్రాంతాలనుండిబీరూట్ విమానాశ్రయాన్ని వేరుచేయాలని తిరుగుబాటుదార్లు ప్రయత్నిస్తున్నారు. ఈ విమానాశ్రయానికి దగ్గరగా సమితి పర్యవేక్షకబృందం కేంద్రస్థానం ఉంది.

షెమ్లన్ ప్రాంతాలనుండి బీరూట్ విమానాశ్రయాన్ని వేరుచేయాలని తిరుగుబాటుదార్లు ప్రయత్నిస్తున్నారు. ఈ కొండ ప్రాంతాలలోని ప్రజలు తమ గృహాలను ఖాళీచేసి సురక్షిత ప్రదేశాలకు తరలిపోతున్నారు.

ఉత్తర లెబనాన్‌లోని ట్రిపోలీలో ప్రభుత్వ సైన్యాలకు తిరుగుబాటుదార్లకు మధ్య కాల్పులు తీవ్రంగా జరిగాయి. వివరాలు మాత్రం తెలియలేదు.

సమితిబృందం నివేదిక కోసం నిరీక్షణ

తిరుగుబాటును అణచడానికి విదేశీ సహాయాన్ని తక్షణమే పంపాలని ప్రభుత్వాన్ని సమర్థించే పత్రికలు సూచించాయి. ఐతే సమితి బృందం వస్తుందనీ తరువాతనే తగిన చర్య తీసికోవాలనీ, అప్పుడు దానిని పరిష్కరించవలసి వస్తుందనీ అన్నాయి.

అమెరికా ప్రత్యక్ష సైనిక సహాయాన్ని గురించి లెబనాన్ చేసే అభ్యర్థనపై తమ ప్రభుత్వం ఏ పరిస్థితులలో ఏ దృక్పథాన్ని అవలంబించేదీ వివరించనన్నారు. అంతర్జాతీయన్యాయ సూత్రప్రకారం లెబనాన్‌లో విదేశీ సైన్యాల ప్రవేశం ఎంతో సమంజసమైనా, లెబనాన్ ప్రజలే తమ సమస్యను పరిష్కరించుకోవడం శ్రేయస్కరం. అన్ని ప్రయత్నాలూ విఫలమైతే చివరకు అమెరికా సైన్యాలనుపంపిస్తుందన్నారు.

సమితిద్వారా మాత్రమే చర్య తీసికోవాలని లేదు

సమితిద్వారా మాత్రమే చర్య తీసికోవాలని అమెరికా భావించడంలేదనీ, సమితిద్వారా చర్య తీసికోవలసిన దర్యాప్తు సమితి ప్రణాళికలోని 51 వ నిబంధన (వీటో అధికారం) అడ్డు వస్తుందనీ ఆయన అన్నారు. ఒక దేశంపై సాయుధ దాడి జరిగితే, ఆ దేశానికి సమితి సహాయం చేయవచ్చునని ఈ నిబంధన తెలుపుతోందనీ, విదేశాల తోడ్పాటుతో జరిగే సాయుధవిప్లవంకూడా సాయుధ దాడిలోనే చేరుతుందనీ అన్నారు.

సభాపతితో రష్యా రాయబారి చర్చ

బీరూట్, జులై 1: లెబనాన్ ప్రజాప్రతినిధుల సభ సభాపతిని నేడు ఇక్కడి రష్యా రాయబారి కలిసికొని దేశంలోని ప్రస్తుత పరిస్థితినిగురించి చర్చించారు. ఇంతవరకూ రష్యా ఈ తిరుగుబాటులో ఎవ్వరికీ బాహాటంగా సమర్థించలేదు.

ప్రెగ్‌కు రాంగే ప్రయాణం

బొంబాయి, జులై 1: కార్మిక సంఘాల ప్రపంచ సమాఖ్య కార్యనిర్వాహకవర్గ సమావేశంలో పాల్గొనేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ పి. రామమూర్తి నేడిక్కడి నుండి ప్రేగ్‌కు బయలుదేరి వెళ్ళారు.

ఆంధ్రపత్రిక చందా వివరాలు

దినపత్రిక
(ఆదివారం సంచికతో సహా)

	రూ.	న.	పై.
సంవత్సర చందా ...	28	00	
6 మాసముల చందా	14	00	
3 మాసముల చందా	7	00	
నెల చందా ...	2	50	

సచిత్ర వారపత్రిక
(ప్రకటన: ప్రతి బుధవారం)

సంవత్సర చందా ...	13	00
6 మాసముల చందా	6	50

భారతి
(సచిత్ర మాసపత్రిక)

సంవత్సర చందా ...	12	00
6 మాసముల చందా	6	00

(గమనిక: పోస్టుఖర్చులతో సహా)

కావలెను

కాట్మీర్ ఎంబాయిడరీ అంగవస్త్రములకు పార్టుటైమ్ యేజెంట్లు కావలెను. వివరములు, సాంపిల్సు ఉచితం. Western Textiles, Ludhiana-27.

ప్రకటన

శ్రీ వరావాలక్ష్మీనృసింహస్వామివారి, దేవస్థానం యాజమాన్యమున సింహాచలములో 22-7-58 తేది ఉ॥ 8 గంటలకు ఓరియంటల్ మిడిల్ స్కూలు ప్రారంభింపబడును. గాన ప్రవేశము గోరు విద్యార్థులు, 15-7-58 తేదిలోపుగా, యీ దిగువ లెండ్రసుకు దరఖాస్తులు పంపించవలెను. ఈ సంవత్సరం ఒకటవ ఫారం ప్రారంభించబడును.

డి. యల్. నరసింహరాజు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.
సింహాచలం దేవస్థానము. సింహాచలం.
వాల్తేరు, ఆర్. యస్.

కావలెను

శ్రీ వరావాలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం యాజమాన్యమున, సింహాచలములో, 22-7-58 తేదీనుండి, నడపబడు, ఓరియంటల్ మిడిల్ స్కూలులో పని చేయుటకు ఈ క్రింద నుదహరించిన, ఉపాధ్యాయులు కావలెను. జీతములు, ఎలవెన్సులు, గవర్నమెంటు స్కేలు ప్రకారం మివ్వబడును. అర్హతగలవారు, యోగ్యతాపత్రములతో, దరఖాస్తులు 10-7-1958 తేదీలోగా దిగువ చిరునామాకు, పంపవలెను.

1. సెకండరీ గ్రేడ్ టీచరు 1.
2. గ్రేడ్ 2 పండిట్ 1.

డి. యల్. నరసింహరాజు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.
సింహాచలం దేవస్థానము, సింహాచలం.
వాల్తేరు, ఆర్. యస్.

"మిషన్ హైస్కూలు, పర్వాపురము. పశ్చిమగోదావరిజిల్లా.
[illegible]
[illegible] ఫీజులు పండితులు [illegible] లేదు. రెండవపారి [illegible] పండితులు [illegible] గాని ఈపని పూర్తికాదు. [illegible] మెంటు [illegible] ఎల్లర్ల విప్పితుడిచిను జీతము, కరువు [illegible] ఉంటుంది. ఈ వెకెంటు ప్రధానోపాధ్యాయుల వృథా అవుతాయి. కాపీ పత్రిమ [illegible] చేసేవారు ఎవరూ విద్యాభ్యాసకారి [illegible]

గృహవాస్తుగణితరత్నావళి

ఇండ్లు కట్టుటలోని శుభాశుభములను పండితులతో అవసరములేకయే తెలుసుకొనవచ్చును. మనదేశాచారములతో చిన్న గృహము మొదలుకొని పెద్ద భవనములు కట్టుటవరకు ఈ గ్రంథము ఇంజనీరులకే సహాయపడును. తిగ్గింపుధర రు. 1-12-0 పోస్టేజి 0-12-0 ప్రత్యేకము.

గ్రంథకర్త:
జి. బి. ఆచార్య,
మన్నేటికోట, ఉలవపాడు పోస్టు,
నెల్లూరుజిల్లా.

"సత్తెనపల్లి తాలూకా, 'దొప్లేరు' గ్రామములో వేంచేసియున్న శ్రీ గంగపేరంటాలు అమ్మవారి దేవస్థానం భూమి డి॥ నెం॥ 285. 7 ఎ॥ 28 గుంటలు యినాం భూమి కౌలుకు చేసుకోదలచినవారు 8-7-58 తేదీలోగా దేవస్థానం ట్రస్టీ మార్కాపురపు సైదులుగారికి నీటి టెండర్లు పంపుకోవలయును. సదరు టెండర్లు 10-7-58 తేదీన సత్తెనపల్లిలో ఇన్ స్పెక్టరువారి యెదుట తెరువబడును.

ట్రస్టీ,
మార్కాపురపు సైదులు.

చీరాల మునిసిపాలిటీ

ఈ దిగువ నుదహరించిన వాటిని సప్లయి చేయుటకుగాను సీల్డు టెండర్లు 15-7-58 తేదీ పా॥ 4 గంటల వరకు కమీషనర్ & స్పెషల్ ఆఫీసరు వారిచే తీసికొనబడి, ఆ తేదీనే సా॥ 4.30 గం॥ తెరువబడును. టెండరుదారులు బిక్కొక్క దాని కెదురుగా సూచింపబడిన డిపాజిట్లు మునిసిపల్ ట్రెజరీలో చెల్లించవలెను. టెండరు షెడ్యూలు టెండరు ఫారములు ఒక్కొక్కటి రు. 0.25 చెల్లించి మునిసిపల్ ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు డిపాజిట్లు

1. 58-59 సం॥నకు వైటింగు పామాసులు సప్లయి చేయుట. రు. 100/-
2. 58-59 సం॥నకు స్టేషనరీ పామాసులు సప్లయి చేయుట, రు. 100/-

మేక్ మెరీఫ్,
కమీషనర్ & స్పెషల్ ఆఫీసర్.

విజయవాడ పత్రికా సంపాదకుల విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 30: విజయవాడ పత్రికా సంపాదకుల సంఘం సర్వసభ్య సమావేశం నిన్న సాయంకాలము శ్రీయుత పాటేపంకట కుటుంబరావు అధ్యక్షతన జరిగింది. పత్రికా సంపాదకులను ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గురించి చర్చలు జరిగినవి. చర్చలలో శ్రీయుతులు కె. విష్ణువర్ధనరావు, వి. రామకోటయ్య, జి. విశ్వనాథం గారలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఎసువసభకు నియుక్తులైన "ఆంధ్రపత్రిక" సంపాదకులు శ్రీ ఎస్. శంభుప్రసాద్, కవిసమ్రాట్ శ్రీవిశ్వనాథసత్యనారాయణ, శ్రీ జి. ఎస్. రాజులను అభినందిస్తూ సమావేశం తీర్మానించింది.

వార, పక్ష, మాస, త్రైమాసాది పత్రికలవారు న్యూస్‌ప్రింటు కోటాలు లేకపోవడం వల్ల ఎంతో ఇబ్బంది పడుతున్నారని, అందువల్ల కేంద్ర ప్రభుత్వం చిన్న పత్రికలవారికి కోటా పద్ధతి పై న్యూస్ ప్రింటు కొనుగోలుకు అనుమతులు ఇవ్వాలనీ అర్థించడమైనది. ఈ పట్టణంలో తిపాలశాఖ ఉత్తరాలను గోజుకు రెండుసార్లు బట్వాడా చేయిస్తున్నందువల్ల, టపా ఆలస్యంగా అంది ప్రజలకు, ముఖ్యంగా పత్రికలవారికి చాలా ఇబ్బంది కలుగుతున్నదనీ, అధికారులు టపా సకాలంలో అందేటట్లు మార్చాలనీ సమావేశం కోరింది. శ్రీ జి. విశ్వనాథం (కార్యదర్శి) వందనాలతో సభ ముగిసింది. డాక్టర్ విష్ణువర్ధనరావు సభ్యులకు లేనీటివిందు చేశారు.

విశ్వవిద్యాలయ ఆర్థిక సహాయ సంఘ సమావేశం

హైదరాబాదు, జులై 1: విశ్వవిద్యాలయ ఆర్థిక సహాయసంఘ సమావేశం ఈ నెల 8, 9 తేదీలలో ఇక్కడ జరుగుతుంది. ఈ సమావేశానికి ఈ సంఘాధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ అధ్యక్షత వహిస్తారు.

ఆదోనిలో పాకిస్తానీయులకు శిక్షలు

ఆదోని, జూన్ 30: మునిసిఫ్ శ్రీ ఆర్. రామస్వామినాయుడు విదేశీయుల చట్టం క్రింద, షేక్ సాబు, సుభాన్, అబుల్ ఖాదర్ అనేవారికి చెరి 18 నెలలు శిక్ష విధించారు. ఈ వ్యక్తులు వీసాగడువు ఉల్లంఘించినట్లు ఆరోపణ. (స్వ. వి.)

తిమ్మరాజుపాలెం పంచాయితీ

బాపట్ల తాలూకా

28-6-58 తేదీ, శనివారం ఆంధ్రపత్రిక పేజీ 6వ కాలంలోని పైపంచాయితీ ప్రకటనలో ప్రెసిడెంటుగారి పేరు కొల్లి వెంకటరావు అనవది పొరబాటు, కొల్లా వెంకటనారాయణ అని సవరించి చదువుకొన గోరడమైనది.

సర్ సి. రామలింగారెడ్డి కాలేజి, ఏలూరు

కాలేజి తెరగతులు 1-7-58 తేదీ నుండి పనిచేయుచున్నవి.

వివిధకోర్సులలో యీక్రింది పబ్లిక్షుల కలియికలు బోధింపబడును.

I. ప్రీ యూనివర్శిటీ కోర్సు:
పార్టు I బి: తెలుగు, ఉర్దు, సంస్కృతం, హిందీ.
పార్టు II: సబ్జక్టులు: (i) లెఖలు (2) ఫిజికల్ సైన్సు (3) బయోలాజికల్ సైన్సు (4) అకౌంట్సు, కమర్షియల్ నాలెడ్జి (5) ఇండియన్ హిస్టరీ అండ్ సివిక్స్ (6) ఎకనమిక్స్ అండ్ జాగ్రఫీ (7) వరల్డ్ హిస్టరీ.

II. రెండు సం॥ల డిగ్రీ కోర్సు:
(1) బి. ఎస్. సి. (i) ఫిజిక్స్ మెయిను గాను మాథమేటిక్స్ & కెమిస్ట్రీ సబ్ సిడియరీలుగాను.
(ii) కెమిస్ట్రీ మెయిన్ మేథమేటిక్స్ ఫిజిక్స్ సబ్ సిడియరీలుగాను.
(iii) కెమిస్ట్రీ మెయిన్, బాటనీ, జూలజీ సబ్ సిడియరీలుగాను.
(iv) బాటనీ మెయిన్, జూలజీ అండ్ కెమిస్ట్రీ సబ్ సిడియరీలుగాను.
(2) బికాం: అడ్వాన్స్‌డ్ అకౌంట్సు అండ్ ఆడిటింగ్ స్పెషల్ సబ్జక్టులుగాను.
(3) బి. ఎ, గ్రూప్ (i) మేథమాటిక్స్, గ్రూప్ (iv) హిస్టరీ అండ్ ఎకనమిక్స్ (హిస్టరీ మెయిన్)
గ్రూప్ (v) హిస్టరీ & ఎకనమిక్స్ (ఎకనమిక్స్ మెయిన్)

III. మూడు సం॥ల డిగ్రీ కోర్సు:
బి. ఎ. అండ్ బి. ఎస్. సి: పార్టు I (ii) తెలుగు, సంస్కృతం, ఉర్దూ, హిందీ.
పార్టు II బి. ఎ. (i) హిస్టరీ, ఎకనమిక్స్ పాలిటిక్స్.
(ii) మాథమాటిక్స్, ఎకనమిక్స్ పాలిటిక్స్.
పార్టు II బి. ఎస్. సి (i) మాథమాటిక్స్ ఫిజిక్స్, కెమిస్ట్రీ.
(ii) బాటనీ, జూలజీ, కెమిస్ట్రీ

బి. కాం. ... ...

యూనివర్శిటీ పరీక్షలలో యీ కాలేజి, చక్కని ఫలితములను పొందుచున్నది. అనుకూలమైన హాస్టల్ వసతి గలదు. అర్హులైన బీదవిద్యార్థులకు స్కాలర్ షిప్పులు గలవు. కొద్ది సీట్లు మాత్రమే మిగిలియున్నవి. కాలేజీలో ప్రవేశముగోరు విద్యార్థులు ప్రిన్సిపాలు గారిని వెంటనే కలుసుకొనవలెను.

డి. ఎస్. సుబ్రహ్మణ్యం,
ప్రిన్సిపాల్,
ఏలూరు, 30-6-58.

అభివృద్ధికోసం పంచాయతీ సమితులు

తొలిసారిగా ఆంధ్రలో ఏర్పాటు

పంచవర్షప్రణాళికల అమలుకు పంచాయతీ సహకారాన్ని పూర్తిగా వినియోగించుకొనడానికి అనువుగా, శ్రీ బలవంతరాయ్ మెహతా సంఘ సిఫార్సుల కనుగుణంగా జూలై 1 నుంచీ ఆంధ్రప్రదేశ్ లో జిల్లా పంచాయతీ సమితులకు ప్రారంభోత్సవాలు జరిగినాయి.

ఈ ప్రారంభోత్సవం సందర్భంలో గవర్నరు శ్రీ సచార్, ముఖ్యమంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డి, ప్రణాళికల శాఖామంత్రి శ్రీ వల్లూరి బసవరాజు ప్రభృతులు ప్రత్యేకంగా సందేశాలిచ్చారు. ఆ సందేశాలను దిగువ ప్రచురిస్తున్నాము. శ్రీకాకుళం, అనంతపురం, గుంటూరు జిల్లాల్లో పంచాయతీ సమితుల ప్రారంభోత్సవ వార్తలు విడిగా 5 వ పేజీలో ప్రకటించాము.

గవర్నరు శ్రీ సచార్ సందేశం

1958 జూలై ఒకటవ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకొకటి చొప్పున పంచాయతీ సమితులను ఏర్పాటు చేస్తున్నందుకు నా కెంతో సంతోషంగా ఉన్నది. పరిపాలనా వికేంద్రీకరణ దృష్ట్యా ఇది చరిత్రాత్మకమైన విషయం. ఎందుకంటే ఎంతో కిందిస్థాయి నుంచి పరిపాలనావ్యవస్థకు ప్రజలకు సమీప ఇందుమూలంగా సాన్నిహిత్యం ఏర్పడుతుంది. ఈ సమితులు ప్రాతినిధ్యం గల సంస్థలు అనే విషయం సభ్యత్వం బట్టి తేలుస్తుంది. పంచాయతీల అధ్యక్షులు, పంచాయతీలు లేని గ్రామాల ప్రతినిధులు, కో-ఆప్టుచేసుకోబడినవారు సభ్యులుగా వుంటారు. ఒక స్త్రీకి కూడా సభ్యత్వమున్నది. కాబట్టి ఈ సమితి ఆ ప్రాంతపు ప్రజల అవసరాలను, ఆశయాలను సరిగా ప్రతిబింబింపజేస్తుంది. ఈ విధంగా గ్రామీణ ప్రజల స్థానిక వ్యవహారాలపట్ల తమ బాధ్యతను గుర్తించ గలుగుతారు. పరిపాలనా సమస్యలను పరిష్కరించటం మూలంగా పరిపాలనలోనిజబ్బందులనివిషయం సరిగా తెలుస్తుంది. ఈ విధంగా వాస్తవిక దృక్పథాన్ని అలవరచుకొన గలుగుతారు. పరిస్థితుల వాస్తవాన్ని ప్రజలు ఇంకెక్కువగా తెలుసుకొన్నకొలదీ, జాతి ఇంకెక్కువగా బలపడుతుంది. కేవలం పగటి కలలు కనేధోరణి తొలగిపోతుంది. తిరతిరాలుగా అభివృద్ధికి, పూనికకు అవకాశాలు లేకపోవడం మన ప్రజలను నిరుత్సాహం, నిరాశ ఆవహించాయి. సమితులు వీటిని తొలగించగలవని నమ్ముతున్నాను.

ప్రభుత్వ నిర్ణయం ఎంతో ముఖ్యమైనదో గుర్తించటం అవసరం. 'ఏదో లే' అని అనుకొనకూడదు. దీని ఫలితంబట్టి పుంగుటుంది-ఈ విధానాన్ని ఇతర ప్రాంతాలకు పరివారంగా వర్తింపజేయటం. పామాన్యపుప్రజానీకానికి అధికారాలను విస్తరించే విషయమైనకలిగే అనుమానాల సంగతి నాకు తెలియనిది కాదు. ఈ అనుమానాలకు చాలావరకు కారణం-మన వ్యవహారాలను మనం నడుపుకోగల విషయంలో మనకున్న నిరుత్సాహం, మనకంతశక్తి వున్నదా అనేదిక్కువ భావం. ప్రజలతిగాదాలను ఒక కారణంగా పెట్టి చూపుతారు-నిష్పాక్షికమైన, నిర్దుష్టమైన నిర్ణయాలను చేయలేదనటానికి యీ విమర్శ కేవలం నిరాధారం అని నేను అనను, కాని లోట్లు పాట్లు ఎవో జరుగుతాయనే ఉద్దేశ్యంతో కనుక మనం ప్రజలకు బాధ్యతే కప్పగించకపోతే, స్వరాజ్యాన్ని మనం గ్రామాల్లో ప్రతిష్ఠింపజేసే శుభ ముహూర్తం రానేరాదు. మరి మన లక్ష్యం స్వరాజ్యం గ్రామాల్లో వేరుతన్నుకోవాలని కాబట్టి ఈ నవవిధానంతో ప్రమేయం ఉన్న వారందరికీ నా మేల్కొల్పు ఒక్కటే నిశ్చయ బలంతో, ధైర్యంతో ముందడుగు వేయండి. ఆదర్శం ద్వారా ఆచరణ ద్వారా తిగిన వాతావరణాన్ని సృజించండి-ఈ అత్యంత ప్రభావంకల నవవిధానం జయప్రదమ యేటట్టుగా, ఈ రంగంలో మార్గదర్శకులుగా పని చేయవలసిన వారు యీ ఉద్యమం సఫలమయ్యేటట్టు పాటుపడతారని పూర్తిగా నమ్ముతున్నాను, వారికి నా అభినందనలు వారి కృషి విజయానికి నా ఆశీస్సులు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సందేశం

గ్రామీణుల జీవితం పర్యంతో ముఖంగా అభివృద్ధి కెంది వికసించేటట్లు తోడ్పడటం సరూపజికొనే ఉద్యమపు లక్ష్యం. ప్రతివ్యక్తిలో ఆత్మవిశ్వాసాన్ని నెలకొల్పి, సమాజంలో సంక్షేభాన్ని సుస్థిరంచేయటం మూలంగా గ్రామప్రజలు తమ వ్యవహారాలను తాము పరిదిద్దుకొని, పంచాయతీల ద్వారా, సహకార వ్యవస్థలద్వారా తమ గ్రామాలను ప్రజాస్వామ్యపు స్వపరిపాలనకేంద్రాలుగా అభివృద్ధి చేసుకోగలుగుతారు. గ్రామీణ, బ్లాకు, జిల్లా స్థాయిలో ప్రాతినిధ్యంగల స్థానిక ప్రజాస్వామిక వ్యవస్థలను నెలకొల్పనిదే ఇది సాధ్యం కాదని జాతీయ అభివృద్ధి సమితి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి గుర్తించినాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కిందివిధంగా నిర్ణయించింది.

1. గ్రామ స్థాయిలో పంచాయతీలను పునరుజ్జీవింపజేయాలి.
2. బ్లాకు స్థాయిలో చట్టబద్ధంగా, ఎన్నికపద్ధతిమీద స్వ-పరిపాలక పంచాయతీ సమితులను ఏర్పాటుచేయటం.
3. పంచాయతీ సమితులకు సలహాలిస్తూ, సర్వతోముఖ జరుపటానికి ప్రజాప్రతినిధులతో జిల్లాపరిషత్తును ఏర్పాటు చేయటం.

జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాలన్నిటికి సంబంధించిన పరిపాలనా వ్యవహారాలన్నిటిని ఈ ప్రజాస్వామిక వ్యవస్థలకు అంచెలవారీగా అప్పగించాలని ప్రభుత్వం సంకల్పిస్తోంది. యీ స్కీము సాఫల్యతి ప్రజల సహకారం మీద. వివిధ కార్యక్రమాలలో పాల్గొనటం మీద వారి స్వయంసహాయకత్వంమీద తమ సమయంలో కొంతభాగాన్ని సమాజ శ్రేయస్సుకు వినియోగించటం మీద ఆధారపడి వుంటుంది. భేదాలను విస్మరించి ప్రజలు విశ్వమత్యంతో అన్ని రంగాల్లో విజయాన్ని సాధించి తీరుతారనే విషయంలో నాకెట్టి సందేహమూ లేదు.

[illegible] బ్లాకులో [illegible] పంచాయతీ సమితులను ఏర్పాటు చేసున్నారు. [illegible] పంచాయతీ సమితులను, జిల్లా [illegible] లను చట్టబద్ధంగా ఏర్పాటు [illegible] ఆనికి త్వరలో రాష్ట్ర శాసనసభలో ఒక బిల్లు ప్రవేశపెట్టబడుతుంది. ఈ సమితుల అనుభవంబట్టి ప్రభుత్వం వచ్చేబిల్లును తగిన విధంగా తియారుచేస్తుంది. స్థానిక సాయకత్వాన్ని ఏర్పరచుకొనటానికి నిజమైన బాధ్యతను నిర్వహించటానికి క్రమంగా ఉన్నతి ఎన్నిక పదవులకు సమర్థులవటానికి ఈ సంస్కరణ ప్రజలకు తగిన అవకాశాలను సమకూరుస్తుంది. రాష్ట్రమంతటా పంచాయతీ సమితు లేర్పడి, బ్లాకు స్థాయిలో నిజమైన ప్రజాస్వామిక వ్యవస్థలు పనిచేసే సుదినం ఎప్పుడు వస్తుందా అని నేను ఎదురు చూస్తున్నాను.

అధిక వ్యవసాయోత్పత్తిమీద, పారుదలుడ్యమంమీద అభివృద్ధి కార్యక్రమాల్లో మరింత పెట్టబడిమీద ఆధారపడివున్నది - రెండవ ప్రణాళికయొక్క ఇంకా రానున్న ప్రణాళికలయొక్క విజయం; గ్రామాల జీవిత సౌభాగ్యం కూడా అధికోత్పాదక శక్తిపై ఆధారపడివున్నది. మన ప్రజలు ముందడుగు వేస్తున్న రీతులను అనుసరించి, మంచి విధానాలనవలంబిస్తూ నిరంతరం పురోగమించుకొని, తమకు దేశానికి సహాయం చేకూరగలరని నమ్ముతున్నాను.

అన్ని స్థాయిల్లోని ప్రభుత్వోద్యోగులబాధ్యత గురుతరమైనది. వారిది చాలా ముఖ్యమైనపాత్ర. కార్యక్రమాలను ఆరంభించే పూనిక ప్రజల్లోంచి ఉద్భవించేటు ప్రజలే కార్యక్రమాలను స్వయంగా నిర్వహించేటు అధికారులు పనిచేయాలి: తోడ్పడాలి. ప్రజా సంస్థలు బలపడి, ఉత్తేజపడితేతప్ప, వాటికి దారిచూపిస్తూ, తోడ్పాటు నందిస్తూవుంటేతప్ప, సమాజసేవకా సమాజ ఉద్యమం ఎప్పటికీ ప్రజల ఉద్యమం కాలేదు. మరి తన ఈ తమ లక్ష్యాన్ని సిద్ధింపకొనలేదు. మారుతున్న పరిపాలనారీతులను గుర్తించి అధికారులు ప్రజా సంస్థలనుపోషించి, బలపరుస్తారని ఆశిస్తున్నాను.

పంచాయతీసమితులు జయప్రదం కావాలని, మన ప్రజలకు జయునిడి త్వరలో ప్రాప్తించాలని కాంక్షిస్తున్నాను.

* * *

ప్రణాళికమంత్రి శ్రీ వి. బి. రాజు సందేశం

సమాజసేవ ఉద్యమాన్ని ఆరోగ్య క్రమం ఆరంభించాం. పరిశోధన ఉద్యమం, శక్తివంతమైన ఉద్యమం. ఎదుర్కోవలసిన కష్టాలన్నిటికి తిట్టుకొని శాలువిలదొక్కుకొనలేకింది. దేశంలో గ్రామ ప్రజానీకపు అభ్యుదయాన్ని సాధించే ఏకైక విప్లవాత్మక బలీయ కార్యక్రమంగా పరిణమించింది. ఈ కార్యక్రమపు ముఖ్యతత్త్వాల్లో ఒకటి-ప్రజల్లోంచి క్రియాశక్తిని ఉద్భవింపజేయటం. వారంతటవారు పనికి పూనుకొనటం, కాని పూర్వంలో యీ విధమైన మనంచేసిన ప్రయత్నాలు అంతగా ఫలించలేదు. అయితే మనం సాధించిన విజయాలు ఏమంతతక్కువని కాదు. ఎన్నో సౌకర్యాలను చేకూరుస్తున్నాం. ఎన్నో ప్రాంతాలలో కార్యక్రమాలను అమలు జరుపుతున్నాం. కొత్తవిధానాలను ప్రవేశపెట్టుతున్నాం. కాని ఇవన్నీ ఒకఎత్తు; సానికంగా ప్రజలే ముందుకువచ్చి బాధ్యతను వహించటం ఒకఎత్తు. ఇంతవరకూ ఇలా బాధ్యతను వహించటనుకేది అంతగా సిద్ధి చలేదు. మరి ఇది చాలా అవసరం-ప్రభుత్వ కార్యక్రమం ప్రజల సజీవ ఉద్యమంగా రూపొందటానికి.

అభివృద్ధి రంగంలో స్థానికప్రజల ఉత్సాహాభి నివేశాలను పెంపొందింపజేయాలంటే అందుకుతగిన ఆర్థిక వసతులు, అధికారాలు ఉండాలి. ఈ లక్ష్యంలో బలవంతరాయ్ మెహతా సంఘం జిల్లా స్థాయిలో పరిపాలనను వికేంద్రీకరించాలని సిఫార్సు చేసింది. గ్రామస్థాయిలో ఉత్తేజితం చేయబడిన గ్రామపంచాయతీ, బ్లాకు స్థాయిలో ఎన్నికపద్ధతిమీద చట్టబద్ధపు పంచాయతి సమితి. జిల్లాస్థాయిలో యీ సమితిపై సలహాదారుగా అజ్మాయిషీ చేసే జిల్లా పరిషత్తులుండాలని సూచించింది. ఈ సిఫార్సును అమలు చేయటం మూలంగా క్రమేపీ ఇందుమించు పరిపాలనబాధ్యతి యావత్తూ ప్రజలకు వారి ప్రతినిధులద్వారా అప్పగించబడుతుంది. గ్రామస్థాయిలో జనసత్వాలను కలిగిన పంచాయతీలో, బ్లాకు స్థాయిలో పంచాయతీ సమితిలో గ్రామపునరుద్ధరణ నిర్విఘ్నంగా, సైద్ధాంతికంగా సాగిపోగలదు.

[illegible] కమిటీ సిఫార్సులను [illegible] పత్రికలు, నిపుణులు చేసిన [illegible] అన్నిటిని ఆకళింపు చేసు[illegible] రాష్ట్రప్రభుత్వం రాష్ట్రమంతటా ప్రజాస్వామిక వికేంద్రీకరణకే పూనుకోవటానికి విధానాన్ని అమలుజరపటానికి నిశ్చయించింది. బ్లాకుసమితులను చట్టబద్ధంగా ఏర్పాటు చేయటానికి, శాసనచర్యలు అవసరం. అందుకని ముందుగా ప్రభుత్వం జిల్లాకొకటి చొప్పున 20 బ్లాకుల్లో ఆడ్‌హాక్ సమితులను ఏర్పాటుచేస్తోంది. ఇందుమూలంగా శాసనచర్యలకు ముందుగా కొంత అనుభవంకూడా చేకూరుతుంది.

ఈ పంచాయతీ సమితులు జూలై ఒకటవ తేదీనుంచి ప్రారంభమౌతాయి. తమ కార్యక్రమాలను తామే తమకు తోచినరీతిన అమలుజరుపుకొనే సదవకాశం ఇప్పుడు ప్రజలకు లభించింది. జీవనప్రమాణం పెరగటం, ఆదాయాలు అధికమవటం, పంటిణీ సమభావంతో జరగటం మొదలగు అదర్శాలు నెరవేరుతాయి. ఇందుకు ప్రజల హృదయపూర్వకమైన తోడ్పాటు అవసరం. ఈ నవవిధాన విజయం వారిమీద ఆధారపడి ఉంటుంది. క్రమంగా యావత్తు పరిపాలన ప్రజాస్వామికంగా మారిపోతుంది. ఆలోచన ఆచరణల్లో ప్రజలు మాధ్యాన్ని తొలగించి జాతీయ భావాన్ని కలిగించి, తద్వారా దేశనిర్మాణంలో భాగస్వాములని వారి హృదయాలకు హత్తుకొనేట్టుగాచే స్తేతప్ప, యీ ఉద్యమ లక్ష్యాన్ని మనం సాధించలేం. కాబట్టి ప్రజలమీద, వారి సంస్థలమీద, స్వచ్ఛంద కార్యకర్తలమీద వాయుకులమీద చేతనం పాంబే కార్యకర్తలమీద చాలా బాధ్యత ఉన్నది. విరంతా పరస్పర సహకారంతో, గ్రహింపుతో సహృద్భావంతో పనిచేస్తే విజయం మనదే. మన జనాభా 36 కోట్లు మన ఆర్థిక వనరులు అపారమైనవి. మన సమాజ ఆర్థికాభివృద్ధి కార్యక్రమపు లక్ష్యం జాతీయ ఆదాయాన్ని పెంచి, గ్రామసీమలో ప్రజలజీవన ప్రమాణాలను సత్వరంగా అభివృద్ధి చేయటం. మనదేశ జనాభాలో గ్రామప్రజలు అత్యధిక సంఖ్యాకులు. మరి వీరి అభ్యుదయానికి, ఆరోగ్యానికి, సంస్కృతికి, జీవనానికి దోహదపడే నిజ అభివృద్ధి కార్యక్రమాలకు అర్థమే లేదు. ఇట్టి అభివృద్ధిని ప్రజలు తమకు తామే సాధించుకోవాలనే విషయాన్ని గుర్తించుటయే ఇవ్వాళ గ్రామసీమ పరిపాలనా వ్యవస్థలో తేస్తున్న మార్పులకు అర్థం.

శతాబ్దాలనుంచీ జాతియొక్క సౌర్యమూ, శ్రేయస్సు గ్రామసమాజాలపై ఆధారపడివున్నాయి. ఇది దృఢంగా, జీవంతో తొణికిసలాడుతున్నంతవరకూ, దేశమూ అభివృద్ధి చెందింది. గ్రామసమాజాలు క్షీణించి పంగినపోవటంతో నగరాల సౌష్ఠవమూ, సంపద సన్నగిలినాయి. ఉమ్మడి అవసరాలు, సార్వజనీన ప్రయోజనాలు, సాన్నిహిత్యం, పిటిమూలంగా మన గ్రామసమాజాలు ఉమ్మడి కుటుంబాలుగా ఉన్నాయి. అంతా ఐక్యమత్యంతోఉంటే సౌభాగ్యం పెదాలతో వుంటె క్షీణించిపోవటం. నేటి అవసరాలకనుగుణంగా మళ్ళీ గ్రామాన్ని ఉత్తేజితంచేయ భూనమవుతున్నాం. పరస్పరసహకారం, స్వయంసహాయం ద్వారా గ్రామీణులు వ్యవసాయం, పశుపోషణ రంగాల్లో వివిధ కార్యక్రమాలను అమలు జరుపగలుగుతారు. కాబట్టే పంచాయతులు మళ్ళీ దేశపరిపాలనలో ముఖ్యఆధారాలు కాగలుగుతున్నవి.

అభివృద్ధి, ప్రజాస్వామ్యం గ్రామస్థాయిలో మొలకెత్తాలి. అందుకే స్థానిక పరిపాలనా బాధ్యత పంచాయతీ సమితుల కప్పగించబడుతోంది. ప్రస్తుత దేశ పునర్నిర్మాణపు ఉద్యమంలో పంచాయతీల ప్రాముఖ్యాన్ని మనం గుర్తించాలి. గ్రామాలు, పంచాయతీలు ఉన్నతి జీవనప్రమాణాలసిద్ధికోసం ఇంకెక్కువ కష్టించాలి. ఎక్కువగా పండించాలి. పొదుపు చేయాలి. నిర్భాంతిసమయంలో సమాజంకోసం పాటుపడాలి. నిమ్నజాతిభేదాలు మరచి కరటి ఆకలికై, ఆకలికై పాటుపడాలి.

పంచాయతీ సమితులు ప్రారంభ మయ్యే శుభముహూర్తం ఇది. ఈ సమయంలో సమాజాభివృద్ధి కార్యక్రమాలలో సంబంధంవున్న వారందరం సమితులు జయప్రదం కావాలని కోరుదాం. సుఖమూ, విశ్వర్యమూ ఇనుమడించాలని ఆశిద్దాం. జైహింద్.

అమెరికా అటార్నీ జనరల్ ప్రసంగాలు

రష్యా అధిక్షేపణ

మాస్కో, జూన్ 30: అమెరికన్ అటార్నీ జనరల్ శ్రీ విలియం పి. రోజర్స్ చేసిన ప్రసంగాలు రష్యాపై శత్రుత్వంతో చేసినవిగా ఉన్నవని సోవియట్ ప్రభుత్వం అమెరికాకు అధిక్షేపణ పంపింది.

సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో ఇవ్వాళ మాస్కోలోని అమెరికన్ రాయబారియైన శ్రీ లెవిలిన్ థాంప్సన్‌కు ఈ అధిక్షేపణ తెలిపారని సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించినది.

జూన్ 21 శ్రీ రోజర్స్ చికాగోలో చేసిన ప్రసంగం, చాలా అసహ్యంగాను, నిందాపూరితంగా ఉన్నదని, అమెరికా మామూలుగా రాయబారి సంబంధాలు ఏర్పాటు చేసుకొనివున్న దేశంపై ఇటువంటి ప్రసంగాలు చేయతగదని కాదని శ్రీ గ్రోమికో తెలిపారట.

అమెరికాపై పెద్దఎత్తున దండయాత్ర చేయడానికి సోవియట్ యూనియన్ తన సైన్యాన్ని సమీకరిస్తోందని, మామూలుగా లేకుండా అమెరికాను తుడిచిపెట్టాలని రష్యా సంకల్పమని శ్రీ రోజర్స్ తన ప్రసంగంలో అన్నట్లు శ్రీ గ్రోమికో చెప్పారు.

కృష్ణలో నీరులేక నాట్లకు అవరోధం

తెనాలి, జూన్ 30: కృష్ణానదిలో నీళ్లులేని కారణంగా తెనాలి తాలూకాలోని వరినాట్లు నిలచిపోయినవి. వరినార్లు పెరిగి నాట్లకు సిద్ధంగాఉన్నాయి. బాగా వర్షించనూలేదు. చిన్న చిన్న జల్లులుమాత్రం పడ్డాయి. దుగ్గిరాల లాకు పైభాగంలో మదరాసు కాలువలో యిరువది అడుగుల లోతున సుడిగుండంపడి నీరు సరిగా ప్రవహించడం లేదు. గుండాన్ని ఉద్యోగులు బాగుచేయిస్తున్నట్లు చెప్పకుంటున్నారు. (స్వ. వి.)

క్రీడారంగం:

వింబుల్‌డన్ టెన్నిస్

స్త్రీల సింగిల్స్‌లో బ్యూనో ఓటమి

పురుషుల సింగిల్స్ సెమిఫైనల్స్‌లో కూపర్, రోజ్, నియల్సన్‌ల ప్రవేశం

లండన్, జూలై 1: విమ్బుల్‌డన్ టెన్నిస్ పోటీలలో పురుషుల సింగిల్స్ సెమిఫైనల్స్‌లో కూపర్, రోజ్, నియల్సన్‌ల ప్రవేశం వ్యవస్థ నిర్విరామంగా, ఒక క్రమపద్ధతి ప్రకారం రెండు రోజులుగా జరిగింది. ఇట్టి పనిని పునర్నిర్మించటం అనేది ఏమంత చిన్నపనికాదు, కేవలం ఉత్సాహపడే విషయం కాదు. దేశంలోని ప్రతి పౌరుడూ సౌభాగ్యవంతమైన భారతి దేశాన్ని, సంక్షేమ రాజ్యాన్ని రూపొందించటానికి కృతనిశ్చయుడు కావాలి.

* * *

అభివృద్ధి కమిషనర్ శ్రీ యంపీపాయ్ సందేశం

నేటి బ్లాకుసమితుల ప్

నూనె మిల్లులవారి విజ్ఞప్తి

"సుంకాలశాఖ షరతులు అసాధ్యంగా ఉన్నాయి"

వరంగల్లు, జూన్ 26: "నూనెపిండి, నూనెగింజల సైన నిల్వలు చేసే విషయంలో మేము లెక్కలు వ్రాసే విషయంలోను సుంకాలశాఖవారు విధించిన షరతులను అమలులోకి తెచ్చటం కష్టసాధ్యమైన విషయం అని మేము వ్యాపార నిర్వహణకే ఒక ప్రతిబంధకమై నూనెమిల్లులు మూసివేయవలసిన స్థితి ఏర్పడగలదని తీవ్రంగా పరిస్థితిలో మార్పు కలిగేటట్లు చూడవలసినది" కోరుతూ స్థానిక నూనెమిల్లుల యజమానుల సంఘం, కేంద్రప్రభుత్వ ఆదాయ, పారిశ్రామిక శాఖమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డికి విజ్ఞప్తిపత్రం సమర్పించారు.

శ్రీ గోపాలరెడ్డి హైదరాబాదు నుంచి ఢిల్లీవెళ్తూ ఇక్కడ దిగారు. వరంగల్లు హోటల్‌క్లబ్బు సమావేశంలో ప్రసంగించారు.

నూనెమిల్లుల యజమానుల సంఘం తరఫున ప్రతినిధులుగా శ్రీ ఆర్. మృత్యుంజయలింగం ప్రభృతులు పై విజ్ఞప్తి సమర్పించారు.

విజ్ఞప్తిలో ఇట్లా వివరించారు: "ఈ సుంకం అమలులోనికివచ్చి కొలంగడు స్తుంటె కేంద్రసుంకాలశాఖవారు ఒకటి తర్వాతి ఒకటి చొప్పున "ఇట్లా చేయండి" "అట్లా చేయండి" అని ఆదేశాలు పంపుతున్నారు. 'తాము పంపే ఆదేశాలు పాటించటానికి అనువైనవాళ్లే అందుపల్ల మిల్లుయజమానులకు ఎలాటి కష్టాలు నష్టపస్తాయో!' అని ఏమాత్రం పట్టించుకోకుండా జారీ చేస్తున్న ఆదేశాల పర్యవసానం గాల్లులు మూసివేయడం తప్పనిసరి కాగలదు. నూనెఉత్పత్తి పూర్తిఅయి మిల్లునుండి అవతలికి పంపిస్తున్న సమయంలో లెక్కప్రకారం సుంకం వసూలుచేయటానికి ఉద్దేశించిన ఈశాఖ దైనందిన కార్యకలాపాల్లో జోక్యం కల్పించుకోవడం వ్యావహారికంగా మాకు నష్టదాయకం:

వేరుసెనగగింజలను గోనెసంచులలో నింపి ఉంచాలనీ; ఉత్పత్తి లెక్కలను విడివిడిగా ఉంచమనీ; ఆమోదించిన గోదాములలోనే నేడు సెనగ నిలువ ఉంచాలనీ; ఇట్లాటివే మరికొన్ని ఆదేశాలు పంపించారు."

"గోనె సంచులలో నింపడంవల్ల సంచులవండుగ. మా నెపీర్పిసంచులు పాడౌతాయి. కాయపొట్టు వలిచినతర్వాత పచ్చి పదలేవరకు వెల్లడిగా ఉంచటం తప్పనిసరి. సంచులలో పోసిఉంచడంవల్ల ఎక్కువ మంది కొక్కలు నష్టపరుస్తాయి. ఇర్మినిదాల నష్టకరమైన ఈ పద్ధతి అనుసరించడం [illegible] పువారీగా [illegible] లెక్కలుంచటం సాధ్యం. [illegible] తర్వాత గుమాస్తాలు ఉండరు. [illegible] వ్రాయడంరాదు. [illegible] మొదలే [illegible] పడు, కష్టతరమైన తూకం గాని, ఉత్పత్తి అయిన నూనె కొలత గాని తేలదు. రెండవపారి కూడా పనిచేస్తే గాని ఈపని పూర్తికాదు. ఒక్కొక్కపారి ఎక్స్‌పెల్లర్ల విస్తీర్ణతడిచిమర్చి ఎక్కువ వలసి ఉంటుంది. ఈ స్థితిలో కొన్ని గంటలు వృథా అవుతాయి. ఈసమస్యాన్ని లెక్క చేసేవారు ఎవరూ ఉండరు. మొదటి కిస్తుకు మిగిలిన కిస్తులకు భేదం తేలినప్పుడు ఆదరణ సాధ్యంకాని ఈ లెక్కల పద్ధతి ప్రయోజన మేమిటి? ఎంత నూనె ఉత్పత్తి అయిందన్న విషయం వ్రాసి ఉంచితే సరిపోయేదానికి ఈ శ్రమంతా దేనికో?

"వేరుసెనగను నిలువ వుంచడానికి ప్రత్యేక గోదాములుండటం కూడా పనికిరానికాదు. నూనె మిల్లులలోనే బియ్యం మిలులకూడా కలిసి ఉంటాయి. వేరుసెనగతోపాటు, ధాన్యం, బియ్యం వగైరాల నిలువకూడా చేయాల్సి ఉంటుంది. ఒక్కొక్క దినుసుకు ఒక్కొక్క గోదాం ఏర్పరచటం అంటే వ్యయ భారాన్నైన పని. కాగా అంతటి గోదాములు కూడా లేవు. వేర్వేరు దినుసుల నిలువలు వ్యాపారములో రాగలవనుకొనే లాభాలదృష్ట్యా వర్తకులు చేయవలసి ఉంటుంది. వర్తకుల ఆర్థికస్థితి దృష్ట్యా కొత్తి గోదాములను కొనవలసినన్ని నిర్మించటం అసాధ్యమైన అంశం."

వేరుసెనగ నూనెపై కేంద్రసుంకం ఉండకనుక నూనె టాంకులను కచ్చితంగా ఒకపద్ధతిలో చేయాలి. అందుకోసం ఆశాఖ విజయవాడలోని "మార్స్ ఇండియా" 'సంస్థను' సూచించింది. వారికి అవసరమైన డబ్బు చెల్లించాము. తర్వాత వారు తయారుచేసిన చార్ట్ సరిపోయినవి కొనవలసినదిగా గోన్నారు. కొన్ని బాయిలర్స్ విషయంలో ఈ సంస్థ ఆశక్తత వల్లడించింది. అందువల్ల కచ్చితంగా ఈ పని చేయగల ఇంజనీర్‌ను ప్రభుత్వంనుండి పొందాలి. అందుకవసరమైన ఖర్చులు మిల్లులవారు భరిస్తారు. అంతవరకు ప్రస్తుతం ఉన్న చార్ట్‌ను అంగీకరించాలి. మిల్లుల ప్రస్తుత స్వరూపాలలో మార్పులు క్రమంగా చేయవచ్చు. ఈ ఆదేశాలన్ని సుంకం ఎగవేయకుండా చూడటానికి ఉద్దేశించినవని మాకు తెలుస్తున్నది. ఈ సుంకం అమలు వాటికి ఇప్పటికి పోల్చిచూస్తే ఇలాటి ఎగవేతలు లేవన్నది విదితం కాగలదు. ఎగవేతను అరికట్టటానికి ఆదేశాలుపయోగించటం నిజం అనుకున్నా మిల్లుల మూసివేతకే ఎక్కువ కారణంగా పరిణమిస్తాయి. సుంకం చెల్లించడం విషయంలో ఆశాఖతో హృదయపూర్తిగా మేము సహకరిస్తున్నసంగతి ఎవరూ కాదనలేరు. అలాంటప్పుడే ప్రతిబంధకాలవల్ల ప్రయోజనం శూన్యం. వరంగల్లుకు సంబంధించి సంతోషకరం ఎగవేత అనేది ఒక్కటీ కూడా లేదు అని చెప్పటానికి మేము గర్విస్తున్నాం" అని ఆ వినతి పత్రంలో ఉంది.

విన్నపాన్ని శ్రీ గోపాలరెడ్డి శ్రద్ధగా విన్నారు. (స్వ. వి.)

జిల్లారి మంచినీటి సరఫరా పథకం

పురపాలక సంఘంచే రు 5 లక్షలు కేటాయింపు

బళ్లారి, జూన్ 30: ఈ పట్టణంలో రు 122.8 లక్షల ఖర్చుతో ప్రజలు జరుపనున్న సమగ్ర మంచినీటి సరఫరా పథకంకోసం, పురపాలక సంఘం 1958-59 బడ్జెట్‌లో రు 5 లక్షలు కేటాయించింది.

పురపాలక సంఘం ఇటీవల శ్రీ టి.జి. సత్యనారాయణశెట్టి అధ్యక్షతనను సమావేశమై 1958-59 బడ్జెట్ అంచనాలను, 1957-58 సవరణ అంచనాలను ఆమోదించింది. 1957-58 సంవత్సరంలో పారిశుద్ధ్యశాఖ కార్మికుల దుస్తుల భత్యాల కోసం రు. 8000, పబ్లిక్ వర్క్స్‌శాఖ పథకాల కోసం రు. 50 వేలు అదనంగా మంజూరు చేసింది.

ఈ పురపాలక సంఘ చరిత్రలో మొదటిసారిగా 1957-58 లో రు. 690 వేలు మిగులు కనిపించింది. ఇందుకు ప్రధానమైన కారణం గత సంవత్సరం జనవరి మాసంలో ఆక్ట్రాయి పన్ను ప్రవేశపెట్టటమే.

1958-59 బడ్జెట్ రు. 690 వేలు నిల్వలతో ప్రారంభమై, రు. 8 లక్షలు మిగులుతో సమాప్తమవుతుంది. వివిధ కాతాల క్రింద రు. 1659 వేలు ఆదాయం వస్తుందనీ, రు. 2049 ఖర్చు అవుతుందనీ అంచనా. ఆక్ట్రాయి పన్నుల వల్ల రు. 5 లక్షలు, ప్రభుత్వ విరాళాల ద్వారా రు. 281 వేలు రావచ్చుననీ అంచనా.

నూతన బడ్జెట్‌లో పరిపాలన ఖర్చులకు రు. 240 వేలు, ప్రాథమిక విద్యకోసం రు. 156 వేలు, పబ్లిక్ వర్క్సు పథకాలకు రు. 640 వేలు, ప్రజారోగ్య కార్యక్రమాలకు రు. 646 వేలు కేటాయించారు.

మంచినీటి సరఫరా పథకాన్ని తొందరలో అమలు జరపవలసిన అవశ్యకతను వివరించటానికి, ఆరుగురు సభ్యులతో ఒక ప్రతినిధి వర్గాన్ని మంత్రివర్గం వద్దకు పంపాలని సమావేశం తీర్మానించింది. (స్వ. వి.)

శ్రీ కాళోజీకి సన్మానం

వరంగల్లు, జూన్ 30: "తెలుగు ప్రతినిధిగా ఒకరిని ఎన్నుకునేటప్పుడు అవ్యక్తి తనజాతివాడా, పలువాడా, వృత్తివాడా, అని చూడటం రాజ్యాంగానికి, ప్రజాస్వామిక శీలానికి విరుద్ధం" అని కవి శ్రీ కాళోజీ తెలుగు జరిగిన సన్మానసభలో ప్రసంగిస్తూ అన్నారు.

ఉపాధ్యాయ నియోజక వరంనుండి ఎగువసభకు శ్రీ కాళోజీ ఎన్నికైనందుకు జిల్లా ఉపాధ్యాయ సంఘం ఆయన గౌరవార్థం ఈసభను ఏర్పాటు చేసింది. హైదరాబాద్ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాధ్యక్షుడు శ్రీ వి. రాఘవాచారి అధ్యక్షతన సభ జరిగింది. పలువురు ప్రముఖులు ఉపాధ్యాయులు శ్రీ కాళోజీ ఎన్నికపట్ల తమ హర్షాన్ని వెలిబుచ్చారు.

తమను ఎన్నుకొన్నందుకూ, ఇట్లా సన్మానం చేస్తున్నందుకూ శ్రీ కాళోజీ కృతజ్ఞత తెలిపారు. "విజ్ఞతగల ప్రతి వోటర్ తన వోటును వినియోగించే సందర్భంలో విచక్షణనూ, క్రమశిక్షణనూ పాటించాలి. తమ సంఘం ప్రతిపాదించిన శ్రీ మనోహర్ రావును ఎన్నుకొని ఉపాధ్యాయులు క్రమశిక్షణను వెల్లడించారు. తాను ఓటు చేయాల్సిన వ్యక్తి ఉపాధ్యాయుడివునా అని ఆలోచించడం అనేది సక్రమవిషయం కాదు. అట్లా ఆలోచిస్తే జాతి, మతి, కుల ప్రసక్తికూడా వస్తుంది. అట్లా ఆలోచించడం అనేది రాజ్యాంగానూ, తెలుగుకూ, ప్రజాస్వామిక శీలానికీ విరుద్ధం." అన్నారు శ్రీ కాళోజీ.

"ఇప్పుడు నేను ఎగువ సభలో ఉపాధ్యాయ ప్రతినిధిని. వారి కష్టనిష్టురాలను, సమస్యలను పరిష్కరించడానికి శక్తివంచన లేకుండా - ఎగువ సభకుగల పరిమితిలో - కృషి చేస్తాను. కుండలో అన్నంవుంటే ఏదో పాడవంతో తోడుకొనవచ్చు. ఎన్ని సాధనాలున్నా కుండలో అన్నం లేనప్పుడు లాభంలేదు. ఆదర్శాలతో బాధ్యతలను కూడా దృష్టిలో పెట్టుకుని పనిచేయాలి" అని శ్రీ కాళోజీ అన్నారు.

జిల్లా ఉపాధ్యాయసంఘ కార్యదర్శి శ్రీ సుబ్బారావు ధన్యవాదాలర్పించారు. (స్వ. వి.)

ఖమ్మం వైశ్య విద్యార్థి వసతిగృహం

ఖమ్మంమెట్టు, జూన్ 30: వర్తక సముఖులు శ్రీ కురువెళ్లి జగన్నాథం, కీర్తిశేషులైన తన సతీమణి శ్రీమతి లక్ష్మీనరసమ్మ స్మృతిచిహ్నంగా యిక్కడి వైశ్య విద్యార్థి వసతిగృహానికి రు 2500 వ్యయంతో ఒకగదిని నిర్మించి యీయడానికి పూనుకున్నారు. (స్వ. వి.)

గాంధీజీ సాహిత్యాన్ని ప్రచారం చేస్తున్న నవజీవన్ ధర్మనిధికి మద్రాసులో ఏర్పాటుచేసిన శాఖా కార్యాలయానికి మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం జూన్ 28 నాడు ప్రారంభోత్సవం చేశారు.

మద్రాసు కార్పొరేషన్ యాజమాన్యాన నగరంలోని పేదవిద్యార్థులకు గుడ్డలు పంచుతున్నారు. ఇటీవల శ్రీ వెంకటేశ్వర అయ్యర్ ఇచ్చిన వస్త్రాలను పంచిపెట్టారు—ఎడమనుంచి శ్రీ రాధాకృష్ణపిళ్లై, కమీషనరు శ్రీ బాలసుందరం, మేయరు శ్రీమతి తారాచెరియన్, శ్రీమతి వెంకటేశ్వర అయ్యర్, (వెనుక) శ్రీ వెంకటేశ్వర అయ్యర్.

బనవాసి (ఆదోని తాలూకా)లో శ్రీ సాయిబాబా మందిరానికి ఇటీవల స్వామి కేశవయ్యజీ ప్రారంభోత్సవం చేసినప్పుడు—మందిర నిర్వాహకులతో—(కూర్చున్నవారు)—శ్రీయుతులు కె. సి. తిమ్మారెడ్డి, ఆర్. నరసింహారెడ్డి, స్వరాజ్య లక్ష్మమ్మ, మాణిక్యరెడ్డి, స్వామి కేశవయ్యజీ, సి. పిచ్చిరెడ్డి, మాచాని రామన్న, సుబ్బనరసయ్య.

కడెంప్రాజెక్టు నిర్మాణంలో ధన దుర్వినియోగం: దుబార

శాసనసభ అంచనాల సంఘం నివేదిక

హైదరాబాదు, జూలై 1: గోదావరి ఉత్తరకాలవ-కడెంప్రాజెక్టు నిర్మాణంలో ధన దుర్వినియోగం, ఒకేపనికి రెండుసార్లు డబ్బుఇవ్వడం, అసమర్థత, గిట్టుబాటుకాని ఎక్కువఖర్చు జరిగిన సందర్భాలు అనేకం ఉన్నవని ఆంధ్రప్రదేశ్ శాసనసభ తాలూకు అంచనాలసంఘం తననివేదికలో పేర్కొన్నది. నివేదికను ఇవాళ శాసనసభ పరిశీలనకు అందజేశారు. ఈ అక్రమాలన్నింటినిగురించీ విచారణజరిపించి వాటికి కారణమైనవారి బాధ్యతలను నిర్దేశించవలసినదిగా ప్రభుత్వాన్ని అంచనాలసంఘం కోరింది.

ఈ ప్రాజెక్టుకు కావలసిన "క్రేన్ల" కొనుగోలు వ్యవహారం గురించి అంచనాల సంఘం నివేదికలో ఇట్లా ఉన్నది: "సికింద్రాబాదులోని "గేన్ వల్ అండ్ కో" వద్ద 1950 లో రు 89 800 కు రెండు "క్రేన్లను" కొన్నారని చెప్పారు. వాటిలో ఒక "క్రేను" ప్రాజెక్టుకు వచ్చింది. మెకానికల్ ఇంజనీరు దానిని పరిశీలించి భాగాలు పనిచేస్తున్నట్లు నిర్ణయించారు. కాని, 12400 వ సంబరుగల రెండవ క్రేను ప్రాజెక్టు ప్రాంతానికి అపలు చేరనే చేరలేదు. పనిచేసే స్థితిలో యంత్రం ఉన్నదని మెకానికల్ ఇంజనీరు ధృవపత్రం ఇచ్చినా, దానిని సప్లయి చేసిన వ్యాపారస్థుడికి డబ్బు చెల్లించినా, మరుసటి అంజలీసిన అధికారి పత్రాలు వివరాలనుబట్టి ఈ రెండు క్రేన్ల కనుగొలు వ్యవహారమంతా మామూలుకు భిన్నంగా జరిగినట్లు కనిపిస్తున్నది. తనవద్ద ఈ రెండు క్రేనూ ఉన్నవనీ, ప్రాజెక్టు నిర్మాణశాఖ కావాలంటే సప్లయి చేసామనీ, నూపరింటెండింగ్ ఇంజనీరుకు ఆ వ్యాపారస్థుడు జాబు వ్రాసినట్టు కనిపిస్తుంది. యంత్రాలనూ, పరికరాలనూ కొనేటప్పుడు ఉన్నదికనుక ఈ క్రేన్ల కొనుగోలుసందర్భంలో ప్రభుత్వంవద్దనుంచి ప్రత్యేక మంజూరేమీ పొందలేదనీ, ఆ వ్యాపారస్థుడివద్దనుంచి అక్రేను నూపరింటెండింగ్ ఇంజనీరు కొన్నాడనీ అధికార పత్రాలవల్ల తెలుస్తున్నది. పనిచేసే స్థితిలో క్రేన్లు ఉన్నవని మెకానికల్ ఇంజనీరు ధృవపత్రం ఇచ్చినటయితే ఒక ప్రత్యేక ధరకు ప్రాజెక్టుశాఖ వాటిని కొంటుందని ఆ వ్యాపారస్థుడికి తెలియజేశారు."

"మందటి "క్రేనును" రాష్ట్ర ప్రభుత్వ మెకానికల్ ఇంజనీరు పరిశీలించి, అది పనిచేసే స్థితిలో ఉన్నదని దానికి ధర సమంజసంగానే ఉన్నదనీ ధృవపత్రం ఇచ్చారు. రెండవ "క్రేనునుకూడా" పరిశీలించి, పనిచేసే స్థితిలో ఉన్నదని ఆ అధికారి ధృవపత్రం ఇచ్చారు. ఈ రెండవ క్రేనును నేరుగా కడెం ప్రాజెక్టువద్దకు పంపించే బదులు కేంద్రప్రభుత్వపని ఏదో చేసేందుకు బీగంపేటకు పంపించినట్టు సాక్ష్యాన్నిబట్టి తెలుస్తోంది. అయితే బీగంపేటలో పని చేస్తూండగా అది ఎప్పుడు విరిగిందో స్పష్టంగా తెలియదు. కానీ, దానిని సెంట్రల్ స్టోరుకు తీసుకువెళ్లి అక్కడే అటిపెట్టారు. ఆ తరువాత అక్రేను చెడిపోయిందనీ, మరమ్మతు చెయ్యాలనీ ఆ వ్యాపారస్థుడికి చెప్పారు. తదనుగుణంగా 1950 దాదాపు పూర్తి కావస్తూండగా దానిని వ్యాపారస్థుడి వద్దకు పంపించారు. ఆ విధంగా అటు ఆ వ్యాపారస్థుడు గానీ, ఇటు ప్రభుత్వశాఖ కానీ పట్టించుకోకుండా ఆరు సంవత్సరాలకంటే ఎక్కువ కాలం అది అట్లాఎడి ఉండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. మొట్టమొదటి సారిగా 1956 జూలైలో ఈవ్యవహారం ప్రభుత్వం దృష్టికి వచ్చింది."

ధృవపత్రం ఎటొ ఇచ్చారూ?

"క్రేను" పరిశీలనా లేకుండా రాష్ట్ర ప్రభుత్వ మెకానికల్ ఇంజనీరు ధృవపత్రం ఎట్లా ఇచ్చారో? మరి దానిని బీగంపేట పనికి ఎలా పంపించారో అంచనాల సంఘానికి అర్థంకావడంలేదు. "క్రేను" కొనడాలు వ్యవహారంలోకి ప్రభుత్వ అధికారులు దిగి ఘంటపలసింది కూడని చెప్పక తప్పడంలేదు

(రేపు పేజీ చూడుడు)

ఖమ్మం జిల్లా పథకం

ఖర్చు రు 2 లక్షలు

ఖమ్మం, జూన్ 30: ఈ జిల్లాలో రు 2 లక్షల ఖర్చుతో ప్రజలు జరుపనున్న సమగ్ర మంచినీటి సరఫరా పథకంకోసం, పురపాలక సంఘం 1958-59 బడ్జెట్‌లో రు 5 లక్షలు కేటాయించింది.

పురపాలక సంఘం ఇటీవల శ్రీ టి.జి. సత్యనారాయణశెట్టి అధ్యక్షతనను సమావేశమై 1958-59 బడ్జెట్ అంచనాలను, 1957-58 సవరణ అంచనాలను ఆమోదించింది. 1957-58 సంవత్సరంలో పారిశుద్ధ్యశాఖ కార్మికుల దుస్తుల భత్యాల కోసం రు. 8000, పబ్లిక్ వర్క్స్‌శాఖ పథకాల కోసం రు. 50 వేలు అదనంగా మంజూరు చేసింది.

ఈ పురపాలక సంఘ చరిత్రలో మొదటిసారిగా 1957-58 లో రు. 690 వేలు మిగులు కనిపించింది. ఇందుకు ప్రధానమైన కారణం గత సంవత్సరం జనవరి మాసంలో ఆక్ట్రాయి పన్ను ప్రవేశపెట్టటమే.

1958-59 బడ్జెట్ రు. 690 వేలు నిల్వలతో ప్రారంభమై, రు. 8 లక్షలు మిగులుతో సమాప్తమవుతుంది. వివిధ కాతాల క్రింద రు. 1659 వేలు ఆదాయం వస్తుందనీ, రు. 2049 ఖర్చు అవుతుందనీ అంచనా. ఆక్ట్రాయి పన్నుల వల్ల రు. 5 లక్షలు, ప్రభుత్వ విరాళాల ద్వారా రు. 281 వేలు రావచ్చుననీ అంచనా.

నూతన బడ్జెట్‌లో పరిపాలన ఖర్చులకు రు. 240 వేలు, ప్రాథమిక విద్యకోసం రు. 156 వేలు, పబ్లిక్ వర్క్సు పథకాలకు రు. 640 వేలు, ప్రజారోగ్య కార్యక్రమాలకు రు. 646 వేలు కేటాయించారు.

మంచినీటి సరఫరా పథకాన్ని తొందరలో అమలు జరపవలసిన అవశ్యకతను వివరించటానికి, ఆరుగురు సభ్యులతో ఒక ప్రతినిధి వర్గాన్ని మంత్రివర్గం వద్దకు పంపాలని సమావేశం తీర్మానించింది. (స్వ. వి.)

ముఖ్య మంత్రికి పోలీస్ బందోబస్తు

మంత్రి రంగారెడ్డి వివరణ

హైదరాబాదు, జూలై 1: ముఖ్యమంత్రి ఇల్లువదలి బయటికి బయలుదేరి వస్తుండు. భద్రతా దృష్ట్యా అవసరమని అనుకొన్నప్పుడు సాయుధ పోలీసు బందోబస్తు ఉంటున్నదని ఆంతరంగిక శాఖామంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఇవాళ శాసనసభలో చెప్పారు.

భద్రతా దృష్ట్యా, ఎంతమంది అవసరమైతే, అంతమంది పోలీసులు, ముఖ్యమంత్రి వెంట వెడతారని, ఉన్న పోలీసు బలం నుంచే ఈ రక్షణ ఏర్పాటు చేయడం అవుతోంది గనుక ప్రత్యేక ఖర్చేమీ లేదని శ్రీ రంగారెడ్డి వివరించారు.

ముఖ్యమంత్రి ఇంటివద్ద కూడా లెక్కకంతమంది సాయుధ పోలీసులు కాపలా ఉంటున్నారని కూడా ఆయన చెప్పారు.

శ్రీ పి. నరసింగరావు: ఇట్లా సాయుధపోలీసు రక్షణ ఏర్పాటు చేయడం, పొగుపుకోసం చేసేనా?

మంత్రి: ముఖ్యమంత్రి పదవికి, కొంత బందోబస్తు అవసరం. అందుకే సాయుధ బందోబస్తు ఏర్పాటుచేయడమైంది.

సభాపతి: కేంద్రంలో భారత ప్రధాన మంత్రికి సాయుధపోలీసు రక్షణఉంది. రాష్ట్రనాయకులకూడా అటువంటిదే ఏర్పాటుచేస్తున్నారు. శ్రీ పి నరసింగరావు: రాజులమాయాలలో ఇలువంటివి ఉండటం మామూలు ఇక ముందైనా ఈ పద్ధతులు మానివేస్తారా.

జవాబు: అవసరమనుకొన్నప్పుడు, ఈ బందోబస్తు ఏర్పాటు అవివేస్తారు.

తాలూకా కేంద్రాల్లో ఆసుపత్రులు

ఈ ఏడు ఐదుచోట్ల ప్రభుత్వ స్వాధీనం

హైదరాబాదు, జూలై 1: ఈ సంవత్సరం, కోదాడ, పిఠాపురం, బొబ్బిలి, నిడదవోలు, ఆలూరులలో ఆసుపత్రులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోదలచిందని, ఆరోగ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇవాళ శాసనసభలో చెప్పారు.

తాలూకా కేంద్రాలలోని ఆసుపత్రులను స్వాధీనపరచుకొని నిర్వహించాలని ఇదివరకే ప్రభుత్వం నిశ్చయించింది. ఈ నిర్ణయానుసారమే ఈ సంవత్సరం ఈ ఐదు ఆసుపత్రులను ప్రభుత్వం తీసుకొంటున్నది.

శ్రీ డి. రామబ్రహ్మం అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ "ప్రస్తుతం కుప్పంలోని లోకల్ ఫండ్ ఆసుపత్రిని ప్రభుత్వంతీసుకోదలచలేదు" అని బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ఈ సంవత్సరం ఈ ఐదు ఆసుపత్రులను స్వాధీనం చేసుకొన్నా, ఇంకా 24 తాలూకా కేంద్రాలలో ఆసుపత్రులను తీసుకోవలసి ఉంటుందనీ, ఈ ఐదింటినీ తీసుకొన్న తరువాతగాని, వాటిని తీసుకోదని మంత్రిచెప్పారు.

క్రొవ్విడిలో గ్రామనాయక శిబిరం

భీమవరం, జూన్ 29: ఆకివీడు ప్రాంతీయ అభివృద్ధికేంద్రం ఆధ్వర్యాన క్రొవ్విడిలో ఏర్పాటయిన గ్రామనాయక శిక్షణశిబిరానికి శ్రీ ఎం. శేషగిరిరావు ప్రారంభోత్సవం జరిపారు.

సభకు క్రొవ్విడి పంచాయతీ అధ్యక్షుడు జనాబ్ మహమ్మద్ ఇసాసాహెబ్ అధ్యక్షత వహించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. శ్రీ శేషగిరిరావు శిబిరానికి ప్రారంభోత్సవం జరుపుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం జరుపుతున్న కృషిని వివరించారు. అభివృద్ధి కేంద్రం అధికారి శ్రీ కె. ఎస్. చలం శిబిర ఆశయాలను వివరించారు. వ్యవసాయ, పశువైద్య శాఖలవారు వస్తు ప్రదర్శనలు ఏర్పాటుచేశారు. గ్రామీణుల కోసం వినోద కార్యక్రమాలు నిర్వహించారు. (స్వ. వి.)

వరంగల్లులో విద్యుచ్ఛక్తి సరఫరా సమస్య

వరంగల్లు, జూన్ 30: విద్యుచ్ఛక్తి వాడకంద్వారా సమావేశం శ్రీ బి. రంగనాయకులు అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు బి. విఠలభద్రరావు, అడువాల సత్యనారాయణరావు, జె. లక్ష్మీనారాయణ; బంజీలీరాజపాల్, యం. యాదగిరి, పల్లా రామకోటార్య, పరమాత్మ; గోవిందరావు, పి లగందులనాకుంఠం మొదలయినవారు ప్రసంగిస్తూ లక్షలలాభాలు గణిస్తూ, అనేక విధులలో వెలుగు సౌకర్యాలు కల్పించనందుకూ, అందరికూ అందుబాటులో ఉండని ధర వసూలు చేస్తున్నందుకు విద్యుత్సర ఘనశాఖను విమర్శించారు.

జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీయుతి రాజారావు ప్రసంగిస్తూ నగర పరిస్థితులను గూర్చి రాష్ట్రమంత్రి శ్రీ జె. వి. నరసింగారావుకు తాము వివరించగా తన సౌకర్యం కల్పించటానికి వారు సుముఖత కనబరచినారన్నారు.

శ్రీ బి. రంగనాయకులు ప్రసంగిస్తూ దాదాపు రెండు లక్షల జనాభా కలిగి ఉండి, రాజధాని నగరాలు తర్వాత పెద్దదనుకొనబడుతున్న ఈ వరంగల్లు ప్రధాన సౌకర్యాలు లేకపోవడాన్ని, ప్రజలూ ప్రభుత్వం సంయుక్తంగా తీర్చివేయాలన్నారు.

తర్వాత ఈ విషయంపై ప్రభుత్వం వద్దకు రాయబారం వెళ్ళటానికి ఒక ఉప సంఘాన్ని ఎన్నుకున్నారు. (స్వ. వి.)

ఎగువ శాసనసభ సమావేశం

తాత్కాలిక అధ్యక్షునిగా శ్రీ బ్రహ్మయ్య నియమకం

హైదరాబాదు, జూలై 1: ఆంధ్రప్రదేశ్ ఎగువ శాసనసభ సమావేశాన్ని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఈ నెల ఏడవ తేదీ మధ్యాహ్నం ప్రారంభిస్తారని నేడు అధికార ప్రకటన వెలువడింది.

సభ్యులు ప్రమాణ స్వీకారం చేసేందుకు, అధ్యక్షుని ఎన్నుకునేందుకు ఈ శాసనసభ సభ్యులు ఏడవ తేదీ ఉదయం సమావేశం కావాలని గవర్నరు ఉత్తర్వు చేశారు. ఈ సమావేశానికి తాత్కాలికాధ్యక్షునిగా శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య (కాంగ్రెసు) ను గవర్నరు నియమించారు.

ఎగువసభకు ప్రారంభోత్సవం

ఆకాశవాణి వార్తానివేదిక

హైదరాబాదు, జూలై 1: ఆంధ్రప్రదేశ్ ఎగువసభ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం 7-వ తేదీరాత్రి 9-50 గంటలకు ప్రత్యేక వార్తా నివేదికగా ప్రసారం చేస్తుంది.

ఎగువ సభకు రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ ప్రారంభోత్సవం జరుపుతారు.

రాష్ట్ర శాసనసభలో ఆంగ్లానికి ప్రాధాన్యం

ఎగువసభ ఏర్పడ్డందువల్ల అవసరమైందట

హైదరాబాదు, జూలై 1: ఇక ఉభయ శాసనసభలలో కార్యక్రమంతా ఇంగ్లీషులోనే సాగుతుంది ఇందుకు వీలుగా శాసనసభ వ్యవహార నిబంధనలలోని 24 8 వ నిబంధన ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణను నిన్న శాసనసభ ఆమోదించింది.

ఎగువసభ, తెలంగాణా ప్రాంతీయ సంఘము ఏర్పడడం మూలంగా ఈ నిబంధన సవరించవలసిన అవసరం ఏర్పడ్డట్లు తెలిసింది.

శాసనసభ కార్యక్రమం ఇంగ్లీషులోనే జరపాలంటూ, నిబంధనను సవరించినప్పటికీ ఇంగ్లీషురాని సభ్యుడు సభాపతి అనుమతిపై తెలుగు ఇష్టమైన భాషలోమాటాడేఅవకాశంఉంటుంది.

కావలెను

మా ఇమిటేషన్ నగల ప్రదేశాలకు తగు తీరుము లేక కమిషన్ పద్ధతిమీద ఏజెంటులు కావలెను. ఆకర్షణీయమైన షరతులు. సమానా పెట్టుకు, ఉచిత షరతులకు యింగ్లీషులో వ్రాయండి.

MODERN JEWELLERY (MAP)
Goal Bagh, Amritsar.

టెండరు నోటీసు

1-10-58 లగాయతు మూడు సంవత్సరముల వరకు ఆంధ్ర యేరియాలో గల జిల్లాబోర్డులకు గ్రామ పంచాయతీలకు లోకల్ ఫండ్ ఫారములు అచ్చు వేసి సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు 20-7-58 సా॥ 4 గంటలలోపు యీ క్రింది సంతకము చేసిన వారికి చేరేలాగున పంపవలయును.

2. ప్రతి టెండరుతోను టెండరుదారు టెండరు ధరావతుకుగాను రు. 250 లకు ట్రెజరీ రసీదుగాని రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా రసీదుగాని జతపరచి పంపవలెను. అలాగు లేని టెండర్లు స్వీకరింపబడవు.

3. టెండరుదారు డాక్యుమెంటులన్నీ అచ్చువేయవలసిన నమూనా ఫారములు పుస్తకములున్ను యీ క్రింద సంతకము చేసిన వారి కార్యాలయములో 11 గంటలనుండి 5 గంటల వరకు పనిచేయు దినములలో యే రోజునైనను చూడవచ్చును.

4. టెండరుదారు, ఫారములు పుస్తకమైన యెడల, ప్రతియొక్క పుస్తకమునకున్ను, విడిఫారములైన ప్రతి వంద ఫారములకున్ను రేట్లు యివ్వవలయును. సదరు రేట్లు ఫారముల పుస్తకములను కుట్టుట, బైండింగు చేయుట మొదలు గాగల చార్జీలతో కలసి ఉండవలెను. ప్రారంభములో గాని, తిరువాతి గాని ఫారములలోని విషయమును సెటుజేసి నిల్వయుంచుటకు అదనపు రేట్లు కోరరాదు. ప్యాకింగుచేసి పంపుటకు అగు చార్జీలు ప్రత్యేకముగా సదువారింద వలయును.

5. టెండర్లు అంగీకరించు అధికారము గవర్నమెంటు ఆరోగ్య, స్థానిక పరిపాలనా శాఖ వారియందుండును. టెండరు అంగీకరింపబడినట్లు నోటీసు యిచ్చిన వారము రోజుల లోపల అంగీకరింపబడిన టెండరుదారు కంట్రాక్టు నిబంధనలను సక్రమముగా జరుపుటకు సెక్యూరిటీక్రింద కోరిన ప్రకారము ఆర్డరు చేయబడిన రు. 1500 లు విలువగల గవర్నమెంటు ప్రామిసరీనోటును డిపాజిట్టు చేసి అవసరమగు కంట్రాక్టు అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను. తరువాత వెంటనే సద

గంటల పంచాంగం

విలంబనామ సం॥ ఆషాఢ బ॥ ద్వితీయ 1958 సం॥ జూలై 3 గురువారం
సు॥ ద్వితీయ 9.54 ఉ పా 7-18 సూర్యాం 11-20 ల 12-59 కు.
బ॥ తృతీయ జూలై 4 శుక్రవారం
సు॥ తృతీయ 9-59 శ్రవణం 7-57 సూర్యాం 12-11 ల 13-58 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరింపని
వరవర మునీంద్రుడు తన మనంబున కగు దా
కొలఁతి నిడి పిదుకునిటి
పరాయణము పరమధర్మపథము శ్రీకృష్ణా
(మహాభారతము)

విలంబనామ సం॥ ఆషాఢ బ॥ ద్వితీయ
గురువారం

జినీవా సంప్రతింపులు

అణ్వస్త్ర పరీక్షుల ఆపూకీ తెలుసుకొనడానికి ఏ మాత్రం వీలు, అవకాశం వున్నదో పరిశీలించడానికి సాంకేతిక నిపుణులు జెనీవాలో సమావేశమైనారు. సోవియట్ రష్యా ఈసమావేశంలో పాల్గొనదేమో అన్న అనుమానం కలిగినది. అణ్వస్త్ర పరీక్షులను పూర్తిగా నిలిపివేయడానికి ఈ సమావేశం కృషి చేయాలని, సమావేశ లక్ష్యం అణ్వస్త్ర పరీక్షుల ఆపుదలకానప్పుడు, ఆసమావేశంలో పాల్గొని ప్రయోజనం లేదని రష్యా వాదిస్తూ వచ్చినది. జెనీవా సమావేశం లక్ష్యం పరిమితమైనదే అయినా, లక్ష్యం సిద్ధించనిపక్షంలో మాత్రం ఫలితాలు అత్యంత ప్రమాదకరంగా వుండగలవు. రాజ్యాధిపతుల సమావేశం జరగడం, జరక్కపోవడం కూడా ఈసమావేశ పర్యవసానంమీద నే ఆధారపడి వున్నది. తూర్పు, పశ్చిమదేశాల శాస్త్రజ్ఞులు ఈ ప్రధానాంశాలన్నింటినీ గమనించి ఒడంబడికను సాధించడానికి, సంప్రతింపులను సఫలం చేయడానికి శాయశక్తులా కృషి చేయగలరని ఆశిస్తున్నాము.

సమ్మెలనివారణకు చర్యలు

వర్తమాన సంవత్సరంలో మొదటి అయిదు మాసాల్లోనూ క్రిందటి సంవత్సరం కంటే యాభైవేల టన్నుల ఉక్కును అధికంగా ఉత్పత్తి చేయాలని వేసిన అంచనా పూర్తిగా తారుమారైంది. క్రిందటి సంవత్సరం ఉత్పత్తితో పోల్చిచూస్తే యాభైవేల టన్నులు తగ్గింది. ఈ తగ్గుదలకు ముఖ్యకారణం జంషెడ్పూరు ఉక్కు కర్మాగారంలోని కార్మికుల సమ్మె. ఒక్క మే నెలలోనే ఈ కర్మాగారంలో ఉత్పత్తి 86,000 టన్నులు తగ్గిపోయినట్లు కన్పిస్తుంది. కార్మికుల సమ్మెవల్ల దాదాపు మూడుకోట్ల రూపాయిలకు పైగా నష్టం వచ్చినట్లు శ్రీ జె. ఆర్. డి. టాటా అంచనా వేశారు. కార్మికులు సమ్మె చేయడంవల్ల 45,000 టన్నుల ఉక్కు ఉత్పత్తి దెబ్బతిని పోయినట్లు శ్రీ జె. ఆర్. డి. టాటా వెల్లడించారు. కార్మికులకు వేతనాలు నష్టమైనట్లు కూడా శ్రీ టాటా వివరించారు.

ఉక్కు ఉత్పత్తి తగ్గిపోవడం వల్ల జంషెడ్పూరు కర్మాగారము, అక్కడి పనివారేగాక, దేశంలోని ఇతర పరిశ్రమలు, ఆ పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు కూడా నష్టపడే ప్రమాదం వున్నది. ఇదివరలో నేరాష్ట్రాల్లో అనేక ప్రాజెక్టులు ఉక్కు సరఫరా కానందువల్ల వెనుకపడిపోతున్నది. కృష్ణా బరాజ్‌కి తలుపులు తయారు కాలేదు. అందువల్ల ఈ సంవత్సరం కృష్ణా జిల్లాలో నారుమళ్లు కొంత దెబ్బతిన్నవి. అవసరానికి తగినట్లు ఉక్కు సరఫరా అయి వుండినట్లయితే కృష్ణా బరాజ్ ఈ సంవత్సరమే ఉపయోగానికి వచ్చి వుండేది. ఇదే విధంగా అనేక ఇతర ప్రాజెక్టుల నిర్మాణం కూడా అంచనాల ప్రకారం జరగడంలేదు. ఇందువల్ల ప్రాజెక్టు ప్రయోజనం మొదట అనుకున్న తేదీకి లభించక పోవడమేగాక, నిర్మాణం ఖర్చు కూడా పెరిగిపోతుంది.

కిందటి రెండు మాసాల్లోనూ ఉక్కు ఉత్పత్తిలో కన్పించిన తగ్గుదల ప్రభావం ఇతర పరిశ్రమలపై క్రమంగా కాని కన్పించదు. కొన్ని పరిశ్రమలు తాత్కాలికంగా మూతబడవచ్చును. కార్మికులకు కొంత కాలం పని లేకుండా పోవచ్చును. పదిరోజులు సాగిన రేవు కార్మికుల సమ్మెవల్ల కూడా పరిస్థితులు కొంతవరకు విషమించినవి. సమ్మెలను ప్రారంభించే పూర్వం కార్మికులు గాని, కార్మిక నాయకులు గాని ఈ పరిణామాలను శ్రద్ధగా పరిశీలించేటట్లు కన్పించదు. సమ్మెలు ప్రారంభమైన తరువాత, ఆ సమ్మెలను విరమింప చేయడానికి ప్రభుత్వ స్థాయిలో ఎన్నో ప్రయత్నాలు జరుగుతూ వుంటవి. సమ్మెలను నివారించడానికి అంత పట్టుదలతో నూతీవ్రంగానూ అధికారులు ఎందుకు ప్రయత్నించరో తెలియదు.

టాటా ఉక్కు కర్మాగారంలో జరిగిన సమ్మెను, రేవు పనివారల సమ్మెను గురించి కేంద్ర ప్రభుత్వము శ్రద్ధగా ఆలోచించుకో వలసి వున్నది. సమ్మెల నివారణకు ఇప్పటికంటే ఎక్కువ ప్రయోజనకరమైన విధానాన్ని రూపొందించ వలసి వున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, పారిశ్రామికమంత్రులు ఈ సమస్యను గురించి శ్రద్ధ వహించగలరని, ఈ సమస్యా పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకొనగలరని ఆశిస్తున్నాము.

విదేశాల్లో బందీలైన అమెరికన్ పౌరులు

డుల్లెస్ వివరణ

వాషింగ్టన్, జులై 1: "తూర్పు జర్మనీలో నిర్బంధించిన అమెరికన్ పౌరులనుగాని, హ్యూబన్ తిరుగుబాటుదారులు బలవంతంగా ఎక్కుకొనిపోయిన అమెరికన్ ఇంజనీర్లనుగాని విడిపించుకొనడానికి, గుడుమెన మరణుకు అమెరికా ఒప్పుకొనేది లేదు." అని అమెరికా విదేశాంగమంత్రి జాన్ ఫాస్టర్ డుల్లెస్ ఇవాళ పత్రికా విలేఖరుల సమక్షంలో స్పష్టంగా చెప్పారు.

"ఒక్కసారి ఇటువంటి దుర్నీతి తలెత్తితే మూల్యం చెలించాలి అంటే, ఇటువంటి పనులే ఇంకా చేయడానికి ప్రోత్సాహం ఇచ్చినట్లవుతుంది. [illegible] ఆమధ్య బందీలుగా ఉంచుకొని, అమెరికాను లొంగదీసుకొని తమ కోర్కెలు సాధించుకోడానికి ప్రయత్నిస్తారు" అని శ్రీ డుల్లెస్ అన్నారు.

"హెలికాప్టర్‌లో వెడుతూ విధి వశాతూ తీసుకొనిపోబడిన అమెరికన్ సైనికులు, కమ్యూనిస్టు భూభాగంలో (తూ. జర్మనీ) బలవంతంగా దిగిపోవలసి వచ్చింది. వారిని విడిచిపెట్టే ముందు, అమెరికా చేత ఎలాగైనా తమ ప్రభుత్వాన్ని గుర్తింపచేయాలనితూర్పు జర్మనీ గట్టిగా ప్రయత్నిస్తోంది. మా యింటూ పరిసరాల్లో, రాజకీయంగా అమెరికా చేయని పనిని, ఈ సైనికులను తమవద్ద హామీగా పెట్టుకొని, సాధించాలని తూర్పు జర్మనీ పన్నాగం" హ్యూబన్ తిరుగుబాటుదార్లు అమెరికన్ కెనడియన్ ఇంజనీర్లను ఎత్తుకొనిపోవడానికి ప్రధాన కారణం, హ్యూబా అంతరంగికి వ్యవహారాలలో అమెరికా జోక్యం కల్పించుకొనేటట్లు చేయాలని. కాని అమెరికా జోక్యం కలిపించుకోదలచలేదు" అని శ్రీ డుల్లెస్ వివరించారు.

పరిహద్దు ఉల్లంఘించి, మున్న రిష్యా చేతుల్లో బందీలైన తొమ్మిదిమందు అమెరికన్ వైమానికుల సంగతి ప్రస్తావించి, ఈ విషయం గతోనియా నుంచి వైమానిక వెడుతూ శ్రీ బతిప్పినమాట నిజమేకొని. కావాలని సోవియట్ భూభాగంపైకి వచ్చినట్లు రష్యా ఆరోపించడం చాలా అక్రమం" అని డుల్లెస్ అన్నారు.

జైజవహర్ నగర్

రాష్ట్రపతి సందర్శనం

హైదరాబాదు, జులై 1: నేటి సాయంకాలం రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జైజవహర్ నగర్‌ను సందర్శించారు. ఇక్కడ సుమారు 800 హరిజన కుటుంబాలు ఉన్నాయి. ఈ వాడను భారత ప్రభుత్వ సహాయంతో వీరే సొంతంగా నిర్మించుకున్నారు.

ఈ వాడలో వివారి సుదేశించి, హరిజనుల, గిరిజనుల అభివృద్ధిని సాధించకపోతే జాతీయాభివృద్ధి పూర్తికాదనీ, అస్పృశ్యత కూడదని ఇప్పుడు ప్రతివారూ గుర్తించారనీ రాష్ట్రపతి అన్నారు. జైజవాహర్‌లో హరిజనులు కొంతవరకూ ఎక్కువగానే ఉన్నారనీ, వీరు తమ పిల్లలకు విద్యాబుద్ధులు గరపడంలోను, పరిస్థితి నేర్పడంలోను శ్రమించవలయాలనీ అన్నారు.

ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా పనిచెయ్యాలి

కొడిగినహళ్ళి పంచాయతీ సమితి ప్రారంభోత్సవంలో శ్రీ పట్టాభిరామారావు విజ్ఞప్తి

హిందూపురం, జులై 1: రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల పంచాయతీ సమితులకేకాక చేరువలోనేఉన్న మైసూరురాష్ట్రానికికూడా ఆదర్శప్రాయంగా ఈ పంచాయతీ సమితి వర్ధిల్లేట్లు ప్రజలందరూ కృషి చెయ్యాలని కొడిగినహళ్ళి ప్రాంత పంచాయతీ సమితికి ప్రారంభోత్సవంచేస్తూ విద్యాశాఖామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు అన్నారు.

శాసన సభ్యుడు శ్రీ కల్లూరు సుబ్బారావు కొడిగిన హళ్ళి ప్రాంత పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ సి. హెచ్. రామకృష్ణారెడ్డి వెంటరా మంత్రి శ్రీ పట్టాభిరామారావు బెంగుళూరునుంచి ఇక్కడికి వచ్చారు. జిల్లా ప్రణాళికల శాఖాధికారి శ్రీ చెన్నకేశవులు నాయుడు ప్రాంతీయ అభివృద్ధిశాఖోద్యోగి శ్రీ కె. శివప్ప, తిదితర అధికారులు అనధికారులు స్వాగతం చెప్పారు.

కొడిగిన హళ్ళి ప్రాంత అభివృద్ధి శాఖ కార్యాలయం భవనానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

ప్రాంతీయ పంచాయతీ సమితి ప్రారంభోత్సవం సందర్భంలో సేవా మందిరంలో జరిగిన సభలో మంత్రి శ్రీ పట్టాభిరామారావు ఇట్లా అన్నారు:

"బల్వంతరాయ్ మెహతా సంఘం నివేదికలోని సిఫార్సులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదించింది. తదనుగుణంగా గ్రామ పంచాయతీలతో ప్రాంతీయ పంచాయతీ సమితులను ఏర్పాటుచేసి, వాటికి అధికారాలను ఇవ్వడం ద్వారా పరిపాలనా నిర్వహణలో అధికార వికేంద్రీకరణ పద్ధతిని ప్రభుత్వం అమలులోకి తీసుకువస్తోంది. పాలీసులాళ్ళ న్యాయ విచారణశాఖల అధికారాలు తప్పమిగతా అధికారాలన్నింటినీ పంచాయతీ సమితులకు ప్రభుత్వం ఇస్తోంది. కిత్తవంటన లేకుండా, సమానంతో విజయవంతం పనిచేసి ఇతరులకు ఆదర్శంగా ఉండేట్లు మీ సమితి సభ్యులు వ్యవహరించాలి. భావితరాల వారికిపంతో మం కలిగేటట్లు ఈర్ష్యాపాటు నుతలుచుకుని అనందించేట్లు మీరు పనిచెయ్యాలి. ఇది ప్రయోగాత్మక పథకం. ఇటువంటి సమితులను ఏర్పాటు చెయ్యడానికి అవసరమైన శాసనాన్ని తీసుకురావడం, తీసుకురాకపోవడం ప్రశ్నేదంతా ఇప్పుడు ఏర్పాటు చేయబోయే పంచాయతీ సమితుల కృషిమీద ఆధారపడి [illegible] ప్రాంతీయ పంచాయతీ సమితి సభ్యులందరూ విధేయతను విస్మరించి అందరికీ మంచిని జరిగే పనులలో సమైక్యంగా కృషి చెయ్యాలి."

అంతకుముందు శ్రీ కల్లూరు సుబ్బారావు ఇట్లా అన్నారు: "గాంధీజీ కనిన కలలు నిజం కావాలంటే నిజమైన ప్రజాస్వామ్య పరిపాలనా జ్యోతి నగరాల నుంచి గ్రామాలకు మారాలి. అట్లా మారినప్పుడే, ఎవరేని శ్యాగాలు చేసి సముపార్జించిన పూర్ణ స్వరాజ్యం ప్రయోజనాలను భారతదేశంలోని ప్రజలందరూ అనుభవించగలుగుతారు. ఇంతవరకూ ఆంధ్రకాంబంధురంగా ఉంటూ వచ్చిన గ్రామాలలో, ఈ ప్రాంతీయ పంచాయతీ సమితుల ఏర్పాటుతో వెలుగు ప్రసరిస్తుంది. ఇంతకంటే హాయిగా బతికేడానికి అవసరమైన సితిగతులకు తగినవారమని గ్రామాలలోని ప్రజలు నిరూపించాలి. తదనుగుణంగా ఇంకా ఇంకా ఎక్కువగా వస్తువులు తయారు చెయ్యడానికీ, పంటలను ఎక్కువ పండించడానికీ గ్రామాలలోని ప్రజలందరూ శాయశక్తులా కృషి చేసి భారతదేశాన్ని స్వర్గధామంగా రూపొందించాలి."

కేంద్రప్రభుత్వ సమాజాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఎస్. కె. డే, రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, గవర్నరు శ్రీ భీమసేన్ సచార్, ప్రణాళికలశాఖ మంత్రి శ్రీ వల్లూరి బసవరాజు, స్థానిక పరిపాలనాశాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్య, అభివృద్ధిశాఖ కమీషనరు శ్రీ పాయ్ పంపిన సందేశాలను జిల్లా ప్రణాళికల శాఖాధికారి శ్రీ చెన్నకేశవులునాయుడు చదివారు.

మంత్రికి ప్రాంతీయ పంచాయతీ సమితి ఉపాధ్యాక్షుడు శ్రీ ఎల్. వెంకట నారాయణప్ప స్వాగతం చెప్పారు.

ఈ ప్రారంభోత్సవం సందర్భంలో ఏర్పాటైన ఆటల పోటీలలో గెలిచిన వారికి బహుమతులను మంత్రి పంచిపెట్టారు.

పశుప్రదర్శనం, వస్తుప్రదర్శనం ఏర్పాటైనవి.

వనమహోత్సవం సందర్భంలో మంత్రి శ్రీ పట్టాభిరామారావు, పంచాయతీ సమితి ఉపాధ్యక్షుడూ, శాసన సభ్యుడు శ్రీ కల్లూరు సుబ్బారావు మొక్కలను నాటారు.

శ్రీకాకుళం జిల్లా గార పంచాయతీ సమితి

శ్రీకాకుళం, జులై 1: శ్రీకాకుళం జిల్లా గారప్రాంత పంచాయతీ సమితికి అభివృద్ధి - ప్రణాళికల శాఖ కమీషనరు శ్రీ పి. నరసింహం నేటి ఉదయం ప్రారంభోత్సవం చేశారు.

ప్రాంతీయ పంచాయతీసమితి నిబంధనావళినీ, పనులనూ వివరించుతూ శ్రీ నరసింహం ఇట్లా చెప్పారు:

"రాష్ట్రంలోని జిల్లాలన్నింటిలోనూ ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్కటి చొప్పున ప్రాంతీయ పంచాయతీ సమితులను ఏర్పాటు చేస్తున్నారు. కనుక ఇది చాలా సుదినం. పంచాయతీ సమితులను ఇప్పుడు ప్రయోగాత్మకముగా ఏర్పాటు చేస్తున్నారు. ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా ఉండేటట్లు ఈ సమితి కృషి చెయ్యాలి. అభివృద్ధి పనులకు మామూలుగా సహాయం గా ప్రభుత్వం ఇచ్చే మొత్తాలు కాక వచ్చే అయిదు సంవత్సరాలలో ఒక్కొక్క పంచాయతీ సమితి ప్రాంతంలో రు 5 లక్షలు వెచ్చిస్తారు. పంచాయతీ సమితిలోని అన్ని గ్రామాలలోనూ అభివృద్ధి పనులు జరుగుతవి. ఈ డబ్బుపుట్టు ప్రజలు కూడా కొంత విరాళంగా ఇవ్వాలి."

"ట్రస్టుల పరిపాలకులు నీటిపారుదల సౌకర్యాలలోసం 150 సంవత్సరాలలో రు 110 కోట్లు వెచ్చించారు. మిందటి పంచవర్ష ప్రణాళికకు కేటాయించిన మొత్తం రు 400 కోట్లలో రు 110 కోట్లు నీటివనరుల సౌకర్యాల అభివృద్ధికి జాతీయ ప్రభుత్వం ఖర్చు చేసింది."

ఇప్పుడు అమలు జరుగుతున్న అభివృద్ధి ప్రణాళికల పర్యవసానంగా మన జాతీయాదాయం రు 27.280 కోట్లకు పెరుగుతుంది. పగటు ఆదాయం రు 281 నుంచి రు 546 కు పెరుగుతుంది. వీటికితోడు గ్రామాలలోని ప్రతి ఒక్క కుటుంబానికి భూమి పంచే కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు జరపనున్నది."

ఆ తరువాత జిల్లా పరిషత్తుల పరిపాలనా నిర్వహణ పద్ధతులను శ్రీ నరసింహం వివరించారు.

కార్యక్రమం ప్రారంభంలో గారప్రాంత పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ టి. సత్యనారాయణ స్వాగతోపన్యాసం చేశారు. సభకు శ్రీ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. గార ప్రాంత పంచాయతీ సమితిని ఏర్పాటు చేస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞత చెప్పి, అభివృద్ధి పనులలో సహకరించవలసినదిగా గ్రామ పంచాయితీ అధ్యక్షులకు విజ్ఞప్తిచేశారు.

సభికులకు జిల్లా ప్రణాళికల శాఖాధికారి శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యం స్వాగతం చెప్పారు. గవర్నరు శ్రీ సచార్, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, మంత్రులు శ్రీయుతులు బసవరాజు, సంజీవయ్య గారలూ, కేంద్ర మంత్రి శ్రీ జే, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ పురుషోత్తమ్ పాయ్ పంపిన సందేశాలను చదివారు.

పంచాయితీ సమితి విధులనూ అధికారులను వివరించే "సంవాద" ప్రదర్శనను జె. వి. సోమయాజులు బృందం ప్రదర్శించారు. శాంతిస్తుమారి, సూర్యకాంతం నాట్యంచేశారు. నీరూప ప్రదర్శన తర్వాత శ్రీ డి. ప్రకాశరావు వందనసమర్పణ చేశారు. స్వ. వి.

నాదెండ్ల ప్రాంత పంచాయతీ సమితి

గుంటూరు, జులై 1: ఇక్కడికి 19 మైళ్ళదూరంలో వున్న నాదెండ్ల గ్రామంలో నాదెండ్ల ప్రాంత పంచాయతీ సమితికి అభివృద్ధి శాఖ డెప్యూటీ కమీషనరు శ్రీ కె. బి. లాల్ నేటి ఉదయం ప్రారంభోత్సవం చేశారు. అగ్రామం ట్రంకురోడ్డు నుంచి రెండు మైళ్ళ దూరంలో ఉన్నది. వానల కొరతంగా జీప్ కొట్టుయినా వెళ్ళేవీలు లేకపోయింది. రెండెడెబండ్లలో అధికారులు గ్రామానికి చేరుకోవలసి వచ్చింది. జిల్లా వాసకురుస్తున్నా, వాతావరణం అంతభాగా లేకపోయినా, ప్రారంభోత్సవానికి చాలామంది గ్రామస్థులు వచ్చారు.

చారిత్రిక మైన కొండవీడుతో సహా ఈ ప్రాంతీయ పంచాయతీ సమితిలో 27 గ్రామ పంచాయతీలు ఉంటవి. 27 గ్రామపంచాయతీల అధ్యక్షులూ, చేర్చుకున్న సభ్యులు అయిదుగురూ మొత్తం 32 మంది సభ్యుల పాలకవర్గం ఈ పంచాయతీ సమితి వ్యవహారాలను జరుపుతుంది.

సభికులకు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. వెంకటరెడ్డి స్వాగతం చెప్పారు.

పంచాయితీసమితుల నిబంధనావళినీ, వాటి పనులనూ వివరించుతూ శ్రీ లాల్ ఇలా అన్నారు:

మన రాష్ట్రంలో ప్రజాస్వామిక పద్ధతులతో పరిపాలనా నిర్వహణలో వికేంద్రీకరణ విధానాన్ని ప్రవేశపెట్టే చరిత్రలో ఇది చాలాముఖ్యమైనదే. ఇందు అవసరమైన శాసనమూ, తదితర హంగులన్నింటినీ ఈ ప్రయోగాల ఫలితాలనుచూచినతర్వాతరూపొందిస్తారు. బల్వంతరాయ్ మెహతా సంఘం సిఫార్సులను అమలుజరపాలని మన రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ప్రజల అధికారాన్ని ప్రజలకే ఇచ్చివేయడంలో ఇది మొదటివిర్వాటు. పనికి చెరుపు లేకుండా సంఘాలూ, తిగాదాలవంటి వాటన్నింటినీ జాగ్రత్తగా పరిష్కరించుకుని ప్రజలూ అధికారుల పూర్తిసహకారంతో శ్రద్ధగా కృషి చెయ్యాలి. ఇతర ప్రాంతాలలోని ప్రజలుకూడా తమంతటతామే పంచాయతీ సమితులను ఏర్పాటుచేసుకు నేంతటి ఉత్సాహం వారికి కలిగించగల మంచి ఫలితాలను ఈ ప్రాంతీయ పంచాయతీ సమితి సాధించాలి."

ఇంతవరకూ ఉద్యోగుల చేతులలో ఉంటూవచ్చిన అధికారాలన్నీ తమచేతులలోకి వస్తున్నవని గ్రహించి, ఇప్పుడు తొమ్మనిజంగా పరిపాలకులమైనామన్న సంగతిని అవగతంచేసుకుని పంచాయతీ సమితి సక్రమంగా పనిచెయ్యడంలో మృదుకుటూర్వకంగా సహకరించవలసినదిగా ప్రజలకు, సభలో, జిల్లాకలెక్టరు శ్రీ ఎస్. ఆర్. పాయ్, శాసనసభ్యుడు శ్రీ బి. వి. శివయ్య, జిల్లాప్రణాళికల శాఖాధికారి శ్రీ సత్యనారాయణ, ప్రాంతీయ అభివృద్ధి శాఖోద్యోగి శ్రీ ఆర్. నరసింహారెడ్డి విజ్ఞప్తిచేశారు.

గవర్నరు శ్రీ భీమసేన్ సచార్, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి, రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు వి. బి. రాజు, డి. సంజీవయ్యగారలూ, కేంద్ర మంత్రి శ్రీ ఎస్. కె. డే సభికు సందేశాలను పంపించారు. శ్రీ ఆర్. నరసింహారెడ్డి వందనసమర్పణ చేశారు.

అబ్బాస్ అరెస్టు: పంత్ వ్యాఖ్య

(1 వ పేజీ తరువాయి)

గాదనీ వీరు హెచ్చరించారు.

కాంగ్రెసువారు ఉన్నత శీలాన్ని అలవర్చుకోవాలి

పిమ్మట కాంగ్రెసును గురించిమాట్లాడుతూ, పండిత పంత్ ఇలా అన్నారు: కాంగ్రెసులో లోటుపాటు ఉండవచ్చును. ప్రజలు యీ పార్టీని విమర్శించటం మంచిదే. అట్లా విమర్శించినప్పుడే కాంగ్రెస్ వారు తమ తప్పులను తెలుసుకోవటానికి అవకాశం ఉంటుంది. ప్రజలు, జనసంఘము, కమ్యూనిస్టు పార్టీల ద్వారా కంటే కాంగ్రెసు వారినుంచే ఎక్కువ ఆశించారు. కాబట్టి కాంగ్రెస్ వారు పచ్చీలాన్ని అలవరుచుకొని, ఉన్నతశీలాలు మెలగాలి.

దేశంలో అందరికీ చాలినంతకు అన్నవస్త్రాలు, తదితర అవసరాలు లభించేట్లు, ప్రజలు, అభివృద్ధి కార్యక్రమాలలో పాలుపంచుకొనేటట్లు చేయవలసి వుంటుంది. [illegible]

నెహ్రూ పంయాములో మహత్తర అభివృద్ధి

శ్రీ నెహ్రూహాయాములో, గత 11 సంవత్సరాలలోను, భారతదేశం గొప్ప అభివృద్ధి సాధించింది. భారతదేశం యొక్క కీర్తి ప్రతిష్ఠలు ప్రపంచం నలుమూలలా వ్యాపించాయి. సామ్యవాద సమాజంలోని భావాన్ని ప్రజలు అవగాహన చేసుకొని అభినందిస్తున్నారు. కాని యింకా చేయవలసింది చాలా ఉన్నది. దేశం యావత్తూ ఎల్లాన్ముఖంగా కృషిచేస్తేనే అది సాధ్యం అవుతుంది.

విదేశసహాయ కార్యక్రమం

అమెరికా ప్రజలకు ఐసెన్‌హోవర్ విజ్ఞప్తి

వాషింగ్టన్, జులై 1: విదేశ సహాయ కార్యక్రమానికి తాను కోరిన మొత్తం అంతా కాంగ్రెసు చేత మంజూరు చేయించడానికి తోడ్పడమని అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తారని విదేశాంగమంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డుల్లెస్ ఈ వేళ చెప్పారు. విదేశసహాయ కార్యక్రమానికి శ్రీ ఐసెన్‌హోవర్ కోరిన మొత్తంలో కొంత తగించడానికి కాంగ్రెసు ఉపసంఘం ఇటీవల నిశ్చయించినది. ఈ కోత పునఃపరిశీలించమని అధ్యక్షుడు కాంగ్రెసును కోరనున్నారు.

ఈకోత పునఃపరిశీలించకపోతే కమ్యూనిస్టేతర దేశాలు విశేషమైన కష్టనష్టాలకు గురికావలసి వస్తుందని శ్రీ డుల్లెస్ అన్నారు.

శ్రీ ఐసెన్‌హోవర్ నేటి ఉదయం విదేశసహాయ కార్యక్రమం గురించి కాంగ్రెసు నాయకులతో చర్చలు జరిపారు. ఈ చర్చలలో శ్రీ డుల్లెస్ కూడా పాల్గొన్నారు. కాంగ్రెసు ఉపసంఘం నిర్ణయం మూలంగా అమెరికా భద్రతకే ప్రమాదం సంభవిస్తుందని కాంగ్రెసు నాయకులను హెచ్చరించినట్లు శ్రీ డుల్లెస్ చెప్పారు.

పార్వతీపురం, జులై 1: రాష్ట్ర ఎగుమతులకు ఎన్నికైన సందర్భంలో శ్రీ నీలి పరశురాం నాయుడిని అభినందించేందుకు పార్వతీపురం పౌరులు సభనుజరిపారు. పెద్దయెత్తున జరిగిన సభలో పాల్గొని ప్రసంగించారు.

అణ్వస్త్రపరీక్షల నిలుపుదల

జినీవాలో సాంకేతిక చర్చలు ప్రారంభం

జినీవా, జులై 1: అణ్వస్త్ర పరీక్షుల నిలుపుదలకు సంబంధించిన సాంకేతిక సమస్యలనుగురించి చర్చలు సాగించడానికి ఇక్కడికివచ్చిన ప్రాశ్చాత్య దేశాల ప్రతినిధులు నాయకులు నేటి ఉదయం సమావేశమై, తమ కార్యక్రమంగురించి చర్చించారు. ఈచర్చలు అరగంటసేపు సాగినవి.

సోవియెట్ ప్రతినిధుల కోరికపై నేటిఉదయం సమావేశం ఏర్పాటు అయినది. పాశ్చాత్యుల ప్రతినిధులు ప్రతిరోజూ ఉదయం 10 గంటలకు సమావేశం కావాలని నాయకులు నిశ్చయించారు. ప్రారంభ సమావేశం నేటి అపరాహ్నం ఏర్పాటుచేశారు.

ఈ ఉదయం చర్చలలో సోవియెట్ శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ ఎ. కె. ఫీయదొరోవ్ సోవియెట్ విదేశాంగశాఖాధికారి శ్రీ ఎస్. కె. పరాస్కిన్, అమెరికా శాస్త్రజ్ఞుడు డాక్టర్ జేమ్స్ ఫిస్క్ పాల్గొన్నారు.

పశ్చిమదేశాల తరపున జినీవా చర్చలలో పాల్గొనడానికి శాస్త్రజ్ఞులు మాత్రమే వచ్చారు. కమ్యూనిస్టుదేశాలు నిపుణులను, రాజకీయ సలహాదారులను అధికారులనుకూడా పంపినవి.

డాక్టర్ ఫిస్క్‌నిన్నకూడా ప్రొఫెసర్ ఫీయదొరోవ్‌ను కలుసుకొన్నారు. ఆ చర్చలను గురించి డాక్టర్ ఫిస్క్ నేటి ఉదయం పశ్చిమ రాష్ట్రాల ప్రతినిధులకు నివేదించారు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడాల నిపుణులు ఈ వేళ చర్చలు జరిపారు.

నిపుణుల చర్చలు సఫలమైతే అణ్వస్త్ర పరీక్షులు నిషేధించడానికి అమెరికా హామీ ఇవ్వాలని రష్యా కోరినది. కాని అలాంటి హామీ ఇవ్వడానికి అమెరికా అంగీకరించలేదు.

ఆసందర్భంలో అమెరికా రష్యాల మధ్య ఉత్తరప్రత్యుత్తరాలు నడచినవి. జినీవా చర్చలలో రష్యా పాల్గొనే విషయం ఒక వారంరోజుల పాటు సందిగ్ధంగా ఉండిపోయినది. నిన్నటి చర్చలలో పాల్గొనడానికి నిశ్చయించినట్లు రష్యా ప్రకటించినది.

చర్చల ప్రారంభం కుంటి నూదకంగా ఉన్నదని, పశ్చిమదేశాల ప్రతినిధులు ఆశాభావంతో ఉన్నారని రాజకీయ పరిశీలకులు చెప్పారు.

ఈ చర్చలు కేవలం సాంకేతిక విషయాలకు సంబంధించినవని పశ్చిమ రాజ్యాలు వాదిస్తున్నవి. ఈ వాదాన్ని రష్యా అంగీకరించినది.

నిపుణుల సమావేశం 80 కోట్లలో చర్చలలో పాల్గొంటున్న ఎనిమిదిదేశాల ప్రభుత్వాలకు శాస్త్రజ్ఞుల నివేదిక సమర్పించాలని [illegible] యత్నిస్తున్నారు.

చర్చలు ఎలా సాగుతున్నది ఎప్పటికప్పుడు ఐక్యరాజ్యసమితికి తెలియపరచుతూ ఉండడానికి ఒప్పందం కుదిరినట్లు యూరోపులోని సమితి కార్యాలయం అధిపతి శ్రీ పి. పి. స్పీనెలి చెప్పారు. సమితి ప్రధాన కార్యదర్శి ద్వారా చర్చలు ప్రగతిసమితికి తెలియపరచడంజరుగుతుంది. ప్రపంచ ప్రజలకు శాంతిభద్రతలు చేకూర్చడానికి ఈ చర్చలు తోడుపడుతాయని శ్రీ హామర్ షెల్డ్ ఆశిస్తున్నారని మిస్టర్ శ్రీ స్పీనెలీ చెప్పారు.

ఈసమావేశానికి సంబంధించి వంతిట్టుకు సమితి కార్యాలయాధికారి శ్రీ టి. జి. నారాయణన్‌నుసమితి ప్రధాన కార్యదర్శి తన ప్రతినిధిగా నియమించారని శ్రీ స్పీనెలీ వెల్లడిచేశారు.

వాతావరణం

మదరాసు, జులై 2: ఆంధ్రకోస్తా ప్రాంతం, కేరళ, దక్షిణ మైసూరులలో వర్షం వ్యాపించి ఉంది. తెలంగాణా, రాయలసీమ, మద్రాసులలో స్థానికంగా వర్షం కురిసింది. భద్రాచలంలో 6 సెం. మీ., కాకినాడలో 5 సెం. మీ. వాన కురిసింది. కోస్తా ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ, కేరళ, కోస్తా మైసూరులలో రేపు సాయంకాలంలోగా వర్షం పడుతుంది.

	ఉష్ణోగ్రత	
	గ	క
కళింగపట్నం	30	26
గన్నవరం	27	23
కాకినాడ	25	25
మచిలీపట్నం	27	24
నెల్లూరు	33	25
నిడదవోలు	26	24
ఒంగోలు	25	25
రెంటచింతల	31	28
విశాఖపట్నం	29	25
అనంతపురం	30	23
ఆగోస్యవరం	27	22
కడప	32	25
కర్నూలు	32	23
భద్రాచలంరోడ్	28	24
మునుగుంట	30	23
హైదరాబాదు	31	—
ఖమ్మం మెట్టు	27	24
మహబూబ్‌నగరం	27	22
నిజామాబాదు	36	25
రామగుండం	34	25
మదరాసు

కడెం ప్రాజెక్టు

(8 వ పేజీ తరువాయి)

ఇప్పుడు ప్రాజెక్టు పని అంతా ఒక ఒక క్రమంతో జరుగుతోంది. మరి ఈ 'క్రమం' ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమని నిరూపణ కాలేదు. లోపభూయిష్ఠమైన క్రమాన పని చేసే స్థితిలో నున్నదని గృహపత్రిక ఇవ్వడం లోనే కాక, దానికి డబ్బు చెల్లించేటయితే దాన్ని రాష్ట్ర శాసనసభలో ఇంజనీరు మాలు కంటే ఎక్కువ క్రిత్రా పత్రులను చూపించడం కూడా ఆశ్చర్యంగా ఉన్నది."

తాతా సంస్థ వ్యవహారం

"ఈ ప్రాజెక్టు సబ్ స్టోర్స్ నకు రు 7662 "ఎస్. ఎస్. దేండ్లను" సప్లయి చేశానని తాతా ఉక్కు ఇనుము కర్మాగారం అంటున్నది. అటు వంటి దేమీ తమకు అందలేదని ఆ సబ్ స్టోర్స్ అధికారులు అన్నారు. ప్రభుత్వం పై ఆ సంస్థ ఇప్పుడు దావా వేసింది."

తిరువాంకూరు సంస్థానం లో కంట్రాక్టర్లకు రు 83 వేలు, రు 50,829 రెండు సార్లు చెల్లించారని కూడా కాగ్రెస్ సంఘం ఆరోపించింది. ఇట్లా రెండుసార్లు డబ్బు చెల్లించడం సమర్థనీయం కాదనీ, ఈ వ్యవహారాన్ని ఇంకా కొనసాగించి అవసరంగా ఇచ్చిన మొత్తాన్ని వాపసు తీసుకోవాలనీ ప్రభుత్వానికి అంచనాల సంఘం సూచించింది. ఇంకా ఇట్లా ఉన్నదనీ: "కంట్రాక్టర్లకు అక్రమంగా ఇచ్చిన మొత్తాన్ని ప్రభుత్వం వాపసు తీసుకోవాలి. ఈవిధంగా డబ్బు చెల్లించే అధికారమిచ్చే స్పష్టమైన నిబంధనేమీ లేదు. కనుక దీనికి బాధ్యులైన వారిపై ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలి."

"అసంబద్ధమైన రేటును వర్తింపచేసి, కొండను పగలగొట్టించిన పనికి కంట్రాక్టరుకు రు. 20 వేలు ఎక్కువగా ఇచ్చారు. ఈ సొమ్మును కూడా ప్రభుత్వం తిరిగి వసూలు చేయించి, అందుకు బాధ్యులైనవారిపై తగుచర్యలు తీసుకోవాలి."

"చెట్లను కొటివేయడానికీ, మొదళ్ళను భూమిలోంచి పీకివెయ్యడానికీ విడివిడిగా డబ్బు ఇవ్వడం వల్ల రు. 69,750 (అధికం) ఇచ్చారు." ఈ ఆరోపణను ఖండరచడానికి అడవులశాఖ నీళ్ళు వేసేందుకు ఇచ్చే డబ్బులో చెట్ల మొదళ్ళను పీకివేసే ఖర్చు కూడా ఉంటుందని ప్రత్యేక ప్రధాన ఇంజనీరు చెప్పిన మాటలను అంచనాల సంఘం ఉపేక్షించింది.

శ్రీ ఆర్. ఎస్. ఓమార్ అనే ఉద్యోగి రు 55,000 మీర్చి యోగం చేసిన సందర్భాన్ని వివరంగా విచారించడంలేదని అంచనాల సంఘం [illegible] ఉద్యోగి బాధ్యత గల ఉద్యోగులలో నియమించ వద్దని [illegible] ప్రత్యేకంగా ఆదేశించింది. [illegible] నియమించారు. ఇందులో శ్రీ ఓమార్ చెప్పకు మంలో ఉన్నాడు. ఈ వ్యవహారాన్ని గురించి ప్రభుత్వం వివరంగా విచారణ చేయించకపోవడం ఆశ్చర్యంగా ఉన్నదని అంచనాల సంఘం నివేదికలో ఉన్నది.

ప్రాజెక్టు నిర్మాణం పనికి చేయాయించే మొత్తం డబ్బులో నూటికి రు 5-7 రు. 7 యంత్రాలూ పరికరాల కొనుగోలుకు వినియోగించడం మామూలు పద్ధతికాగా ఈ ప్రాజెక్టు సందర్భంలో రు 62 లక్షలకంటే ఎక్కువ అంటే నూటికి రు 20 కంటే ఎక్కువే ఈ పద్దు వెచ్చించినందుకు అంచనాల సంఘం ఆశ్చర్యం ప్రకటించింది.

కంట్రాక్టర్లు ఉపయోగానికి ఈ యంత్రాలనూ, పరికరాలనూ కొన్నారు. వారిదగ్గరనుంచి అద్దెగా రు 11 లక్షలు వసూలు చేయవచ్చు. మిగతా 50 లక్షల రూపాయల ఖర్చు అవసరమని అంచనాల సంఘం అభిప్రాయపడింది. ఈ ప్రాజెక్టు యంత్రాలలో కొన్నింటిని తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణానికి అద్దెకు ఇచ్చారు. మైసూరు ప్రభుత్వంనుంచి వాటిని తెప్పించే వ్యవహారం ఇంకా పరిష్కారం కావలసి ఉన్నది. ఏయే యంత్రాలనూ, పరికరాలనూ ఎన్నెన్ని కొన్నదీ తెలియజేసే వివరాలు లేవు. కనుక యంత్రాల కొనుగోలూ, వాటి నిర్వహణ వ్యవహారాన్ని క్రమబద్ధం చేసే నిబంధనలను తయారు చేయించి, వివరాలను ఎప్పటికప్పుడు స్పష్టంగా తెలియజేసే ఖాతా పుస్తకం వ్రాయించే ఏర్పాటు చేయించవలసినదిగా ప్రభుత్వానికి అంచనాల సంఘం సూచించింది. నివేదికలో ఇంకా ఇట్లా ఉన్నది:

"ప్రత్యేక పరిశీలనలో పెండర్లను పిలవకుండా ప్రాజెక్టు పనులను కంట్రాక్టరుకు ఇవ్వవచ్చునని మాకు చెప్పారు. తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం పని ముమ్మరంగా జరుగుతున్నందున రాష్ట్రంలోని పెద కంట్రాక్టర్లందరూ ఆ ప్రాజెక్టు పనులలోనే నిమగ్నులై ఉండడం ఈ పరిస్థితిలో మామూలు పద్ధతికి భిన్నంగా వ్యవహరించడానికి కారణమని చెప్పారు. రాష్ట్రంలోని కంట్రాక్టర్లు ఒక వేళ ఈ ప్రాజెక్టు పనులకు ఉత్సాహంగా లేకపోతే జేశం మొత్తం మీదనే కంట్రాక్టర్లను పిలిచి ఉండవలసింది. ఇంత పెద్ద ప్రాజెక్టు పనులకు రాష్ట్రం అవతలినుంచి టెండర్లను పిలవడం అసంజసమని ఎందుకు అనుకోలేదో, సమంజసమైన కారణాలను వివరించలేదు. టెండర్లను పిలవకుండా ఇంత ఎక్కువ మొత్తాన్ని వెచ్చించి నిర్మించే డామ్ నిర్మాణం పనిని ఒక వ్యక్తికి కంట్రాక్టుకు ఇవ్వడంలో పబ్లిక్ వర్క్స్ శాఖ కిచ్చితంగా తిప్పుచేసిందని మా అభిప్రాయం. పైగా జిల్లా షెడ్యూలు రేట్లకంటే నూటికి రు 170 ఎక్కువ రేట్లకు కంట్రాక్టుకు ఇచ్చారు. కాబట్టి పద్ధతిలో ప్రత్యేకంగా కొంతమంది కంట్రాక్టర్ల కొలవత్రవ్వకం పని కంట్రాక్టుకు ఇవ్వడం సమర్థనీయం కాదు."

పని ఆలస్యం

"డామ్, కాలవ నిర్మాణం పనులు 1949 లో ప్రారంభమైనవి. మొదటి పంచవర్ష ప్రణాళిక ఆఖరుకు ఈ ప్రాజెక్టు పనిపూర్తి కావాలని ఖచ్చితంగా నిర్ణయించారు. మొదటి పంచవర్ష ప్రణాళికలో ఈ ప్రాజెక్టును చేర్చకముందు దీనికి అయిన ఖర్చు రు. 59 లక్షలే ఈ మొత్తంలో కచ్చితంగా జరిగినపనికి అంతి ఖర్చులేకాక, కొన్ని యంత్రాల కొనుగోలు ఖర్చులు కూడా ఉన్నవి. అంటే మొదటి పంచవర్ష ప్రణాళికాలంలో దీనిని పూర్తి చెయ్యడానికి రు. 882 లక్షలు అప్పటికే ఉన్నది. అయితే 1951-52 నుంచి 1955-56 దాకా ఈ ప్రాజెక్టుకు రు. 844 లక్షలు కేటాయించారు. ఖర్చుల పుస్తకంలో దీనికింద మొత్తం అంతిఖర్చు రు. 882 లక్షలేనని ఉన్నది. కేటాయించిన మొత్తమే రు. 88 లక్షలు తక్కువ. ఆ కేటాయించిన మొత్తంలో నే దాదాపు రు. 50 లక్షలు తక్కువ చేశారు. అందువల్ల రెండవ పంచవర్ష ప్రణాళికలో ఈ ప్రాజెక్టు పనిని కొనసాగించవలసి వచ్చింది."

"తొమ్మిది సంవత్సరాల కిందట ప్రారంభమైన ఈ డామ్, కాలవ పనులు 1958 జూన్ నాటికి పూర్తి అవుతవని మాకు చెప్పినా, 1960 జూన్ కి పూర్వం ఈ పనులు పూర్తి కావని సాక్ష్యులు ఒప్పుకున్నారు.

పంటకాలవలు

"డాదాపు 16 పంటకాలవలు సిద్ధంగా ఉన్నా, కాలువ గింటిలో మాత్రమే ఇంకా నీళ్ళు పారిలారు. ఆ కాలువ పంటకాలవల ఆయకట్టు పూర్తీకరణ అయినా పూర్తికాలేదు. 1958 జూన్‌లో 19 వేల ఎకరాలకూ, 1959 జూన్ నాటికి 29 వేల ఎకరాలకూ, 1960 జూన్ నాటికి మొత్తం 65 వేల ఎకరాలకూ నీళ్ళు వదలడం సాధ్యమవుతుందని ప్రధాన ఇంజనీరు చెప్పారు."

"ఏమైనా ఇంకా అయిదు సంవత్సరాలదాకా సంతృప్తిగా ఈ పనిపూర్తి అయ్యేట్టు కనిపించదు."

"పబ్లిక్ వర్క్స్ శాఖ ఉద్యోగులు చెప్పే కారణాలు సంతృప్తికరంగా లేవు. పని ప్రారంభమై కొన్ని సంవత్సరాలయినా [illegible] లేదు. వీటన్నింటినీబట్టి ఈ ప్రాజెక్టు సమగ్రప్రాముఖ్యాన్ని తగినంతగా అవగాహన చేసుకున్నట్టు కనిపించదు. త్వరగా దీనిని పూర్తి చేయడం అవసరమని అర్థం చేసుకున్నట్టు తోచదు. ఆలస్యాలవల్ల ప్రభుత్వానికి నష్టం రావడమేకాక, రైతులకు నీళ్లి ప్రయోజనం అందకుండా పోతోంది. నీళ్ళు త్వరగా రైతులకు అందడానికి వీలుగా ఈ ప్రాజెక్టు పనిని త్వరగా పూర్తి చేయించి పిటపని రైతులు వినియోగించుకోకలిగే పొరపాట్లు కూడా ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము."

25% మంది విద్యార్థులు కాపీచేస్తే ఇక ఆ హెడ్డాస్టరు ఉండతగడు

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలపట్ల ప్రభుత్వవైఖరి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జులై 2: యస్. యస్. యల్. సి. పరీక్షలలో నూటికి ఇరవైఐదుమందికంటే ఎక్కువమంది విద్యార్థులు కాపీచేస్తే, పరీక్ష జరుగుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయునిపైన తీవ్రచర్య తీసుకొనడం ప్రభుత్వ విధానమని శాసనసభలో విద్యామంత్రి తరఫున కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి చెప్పారు.

నూటికి ఇరవై ఐదుమంది కాపీచేసే ఆ ప్రధానోపాధ్యాయుడు ఇక పనికి రాడని తేలిపోతుందనీ, తనకు పాఠ్యమైన జాగ్రత్తల నన్నింటినీ తీసుకున్నట్లు ఆ ప్రధానోపాధ్యాయుడు ఋజువుచేస్తే తప్ప, ప్రభుత్వం ఆ ప్రధానోపాధ్యాయునిపైన తగుచర్య తీసుకోనబలసి వస్తుందనీ మంత్రి చెప్పారు.

నూటికి 25 మంది కాపీ తక్కువ మంది విద్యార్థులు కాపీచేస్తే ప్రధానోపాధ్యాయుని సంజాయిషీని పుచ్చుకుని తగు మాత్రంగా చర్య తీసుకుంటారని మంత్రి వెల్లడించారు.

ప్రశ్న: నేరం ఒకరకమైనది అయినప్పుడు 'నూటికి 25 మంది' అనేమరకు కూడా ఎందుకు?

మంత్రి: లేదా ఉంది.

తపాలాఫీసుల్లో చెక్కుల పద్ధతి

హైదరాబాదులో గవర్నరు ప్రారంభం

హైదరాబాదు, జూలై 1: హైదరాబాదు తపాలా కార్యాలయాలలోని సేవింగ్స్ బ్యాంకులలో చెక్కులద్వారా డబ్బు తీసికొనే పద్ధతికి ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ నేడు ప్రారంభోత్సవం చేశారు. ఈ పద్ధతిని నేడు కర్నూలులోకూడా ప్రారంభించారు.

ఈ సందర్భంలో గవర్నరు మాట్లాడుతూ, వీలైనంతవరకూ పొదుపు అలవరచుకోవాలనీ, ఇందువల్ల తనకు, దేశానికి మేలు కలుగుతుందనీ విజ్ఞప్తి చేశారు. చెక్కుల రూపంలో డబ్బు తీసికొనే పద్ధతిని ప్రజలు వినియోగించుకొంటారనీ, చిన్నమొత్తముల పొదుపు ఉద్యమాన్ని ప్రోత్సహిస్తానని ఆశిస్తున్నానన్నారు.

రైల్వేబోర్డుకు కొత్త సభ్యుని నియామకం

న్యూఢిల్లీ, జూలై 1: ఉద్యోగ విరమణకు పూర్వం సెలవుమీద వున్న శ్రీ కె. పి. ముస్తాన్ స్థానే ఇటీవల వరకు కేంద్ర రైల్వే జనరలు మేనేజరుగా పనిచేసిన శ్రీ ఎమ్. ఎస్. దక్షిణ్‌ని రైల్వేబోర్డు సభ్యుడు (సిబ్బంది) నియమించినట్లు రైల్వేశాఖ ఈ వారం ఒక పత్రికా ప్రకటన చేసింది.

పొదుపుకోసం ప్రభుత్వ సిబ్బంది తగ్గింపు

ప్రణాళికశాఖలో ప్రత్యేక సంఘం ఉన్నట్లు మంత్రి వెల్లడి

హైదరాబాదు, జులై 1: పొదుపు కోసం, ప్రణాళిక అభివృద్ధిశాఖలో అవసరమనుకొన్న ఉద్యోగుల్ని తీసివేయడానికి, ప్రత్యేకం ఒక సంఘం పనిచేస్తున్నదని, అయితే తతిమ్మా ప్రభుత్వశాఖలలో ఇటువంటి సంఘమేదీ లేదని ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవాళ శాసనసభలో చెప్పారు. ప్రభుత్వ మేర్పాటుచేసిన పొదుపు సంఘానికి, ప్రణాళికశాఖలో, ఉద్యోగుల్ని ఏరిపారవేసే సంఘానికి సంబంధమేమీ లేదని శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

ఖర్చుతగ్గించి, పరిపాలనాసామర్థ్యం పెంపొందించడానికి అవసరమైన సిఫార్సులు చేసేనిమిత్తం కిత్రం ఆగస్టులో ప్రభుత్వం ఒక సంఘాన్ని [illegible] పరిపాలనా శాఖలో నియమించింది.

ఈ సంఘం సిఫార్సులవల్ల ఫలితంగా ఎంతమంది ఉద్యోగుల్ని ప్రభుత్వం తొలగించింది అని ప్రశ్నించగా, ఈ విషయం ఇంకా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

శ్రీ బస్వారెడ్డి కేశవరయ్య ప్రశ్నకు బ్రహ్మానందరెడ్డి జవాబుచెబుతూ, గుమాస్తాల జీతాభిలాషిగా మారు ఎంతగట్టిగా మాట్లాడినా, ఎంతమంది ఉద్యోగుల్ని తొలగించింది ఖచ్చితంగా చెప్పలేనన్నారు.

"డిప్యూటీ కార్యదర్శిహోదాకన్నా తక్కువ హోదాగల సిబ్బంది లో, పొదుపు సంఘం తగ్గించవలసిందిగా సూచించిన సంఖ్యలో, సగం మందిని కిత్రం ఏప్రిల్‌లో తొలగించడమైంది. తతిమ్మా సగం మందిని అక్టోబరు నుంచి, తొలగించడం ప్రారంభమవుతుంది. డిప్యూటీ కార్యదర్శి కన్నా హోదాగల ఉద్యోగులను పొదుపు సంఘం సూచించినట్లుగా ఇదివరకే తగ్గించడం జరిగింది." అని ఈ సందర్భంలో మంత్రి వివరించారు.

పొదుపు సంఘం వ్యవహారం ఇంకా కొంతకాలంపాటు సాగుతూ ఉండేదేనని, సచివాలయల, రెవెన్యూబోర్డు, ఇంకా ఇతరశాఖలలోనూ, ఉద్యోగుల తగింపు విషయం ఈ సంఘం పరిశీలించి సిఫార్సు చేసిందని, తగ్గించిన ఉద్యోగులకు, ఇతరత్రా అవకాశం కల్పించడానికి ప్రయత్నం జరుగుతుందని బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

శ్రీ సుందరయ్య:- మంత్రి సమాధానాలు ఎంతో అసంబద్ధంగా ఉన్నాయో చూడండి. ఉద్యోగులను ఏరిపారవేసే సంఘాలేవీ ప్రభుత్వశాఖల్లో లేవని మొదట అన్నారు; తరువాతి ప్లానింగ్ శాఖలో ఇటువంటి సంఘం ఉన్నదని బయట పెట్టారు.

ఎంత మందిని తగించారో, ఆ సమాచారం యావత్తు, సభ్యులకు ప్రభుత్వం అందజేయాలని ప్రతిపక్షనాయకుడు పట్టుబట్టగా, ప్రస్తుత శాసనసభ సమావేశం ఆఖరయ్యేలోగా ఈ సమాచారం తెలపవలసిందని, సభాపతి, మంత్రికి చెప్పారు.

హైదరాబాదు మాజీ ఉద్యోగులు

"సివిల్ సప్లయిలు, కస్టమ్స్ శాఖలనుండి తొలగించిన ఉద్యోగులకు ఇతర శాఖల ఉద్యోగాలు మాపిస్తామని, మాజీ హైదరాబాదు ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు తోచదు' అని శ్రీ బ్రహ్మానందరెడ్డి శాసనసభలో ఒకరి ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య మంత్రి ఇచ్చిన సమాధానం సరిగా లేదన్నారు. "ఈ ప్రశ్నకు ఇవ్వవలసింది రెండే రెండు విధాలైన జవాబులు. ఒకటి ప్రభుత్వం హామీ ఇచ్చింది; రెండుహామీ ఇవ్వలేదు. అన్నదే అసలు జవాబులు" అని శ్రీ సుందరయ్య అన్నారు.

తనిచ్చిన జవాబు చాలా సక్రమంగా ఉందని మంత్రి వాదించారు.

మంత్రి జవాబు సక్రమంగా లేదని సభాపతి కాశీశ్వరరావు కూడా అన్నారు.

మరి కొన్ని ప్రశ్నలకు శ్రీ బ్రహ్మానందరెడ్డి జవాబుచెపుతూ, హైదరాబాదు సివిల్ సప్లయిస్, కస్టమ్స్ శాఖలనుండి తొలగించబడిన ఉద్యోగులలో సుమారు 70 మంది వారికంటే ఉద్యోగులకు, 2759 మంది వారికంటే ఉద్యోగులకు ఇతర శాఖలలో ఉద్యోగాలు మాపించడమైందని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

"ఇలా తొలగించిన ఉద్యోగులందరికీ, మళ్ళీ ఉద్యోగాలు ఇవ్వవలసిన బాధ్యతే వాయ్యతే ప్రభుత్వంపైన లేదు. అయినా వీరిలో, పూర్వం హైదరాబాదు పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఎంచిన వారందర్నీ, ఖాళీలున్నంతవరకూ ఉద్యోగాల్లోకి తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తతిమ్మా ఉద్యోగులు, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షలకు హాజరౌదానికి లేదా ఉద్యోగాలకు ఎన్నికచేసే తతితర అధికార సంస్థల ఎదుట హాజరు కావలిగేందుకు వీలుగా, వయోపరిమితి మామూలుకన్నా విడ్డర్లు ఎక్కువ ఉండవచ్చని ప్రభుత్వం ఒక సదుపాయం చేసింది."

తొలగించబడిన ఉద్యోగులలో కొందిమందిని కొన్ని కొన్ని ఖాళీలలో నియమించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సిఫార్సు చేసింది. ఆ సిఫార్సును ప్రభుత్వం పరిశీలిస్తోంది" అని మంత్రి వివరించారు.

రెవెన్యూ బోర్డు సంస్కరణ

రెవెన్యూబోర్డును సంస్కరించాలనే ప్రతిపాదన పైగాని, డివిజనల్ కమీషనర్లను నియమించాలనే నూతన పైగాని ప్రభుత్వం ఇంకా ఏ నిర్ణయమూ తీసుకోలేదని, మంత్రి బ్రహ్మానందరెడ్డి, శాసనసభలో ఒకరి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అనకాపల్లి ఆసుపత్రి

అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గౌరవ హోదాపై పనిచేసే సర్జన్‌గా ఎవరినీ ప్రభుత్వం ఇంతవరకూ నియమించలేదని, నియమించే ఆలోచనమాత్రం ఉన్నదని, దరఖాస్తులు పంపవలసిందిగా కోరడమైందని మంత్రి బ్రహ్మానందరెడ్డి, శ్రీ బీశెట్టి అప్పారావు ప్రశ్నకు జవాబు చెప్పారు.

ఫలానా డాక్టరు ఆసుపత్రిలో ఇదివరకే కొంతకాలం పనిచేశాడు కదా అని శ్రీ అప్పారావు అనగా, కొన్ని ఫిర్యాదులు రావడంవల్ల, డాక్టరు ఉద్యోగానికి అయన అనర్హుడని ప్రభుత్వ వైద్యశాఖ నిర్ణయించిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

12 ఏళ్లుగా జీతాలు లేని నీరాడీలు

మెదక్ జిల్లా అందోల్ తాలూకా రేగోడు గ్రామంలో నీరాడీలకు 12 ఏళ్లుగా జీతాలు ముట్టనేలేదని కిత్రం జూన్‌లో ప్రభుత్వానికి విజ్ఞప్తిఅందిందని, తీసుకోవలసిన చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు.

కేరళ విద్యా బిల్లులో మార్పులు

మంత్రి వివరణ

తిరువనంతపురం, జూలై 1: కేరళ విద్యా బిల్లుపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని అధికార పూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసినట్లు తెలిసింది. ఈ బిల్లులో చేయవలసిన మార్పులను గురించి గాని, సవరణలను గురించిగాని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించలేదని కూడా తెలిసింది.

న్యాయశాఖ అభిప్రాయాన్ని తెలిసికొని, అవసరమైన సవరణలు తీసికొంటామని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ జోసెఫ్ ముండస్సెరీ తెలిపారు.

ఈ బిల్లుపై సుప్రీంకోర్టు అభిప్రాయం తమకు చేరిందనీ, దీని ప్రతులను సభ్యులకు అందజేస్తామనీ శాసనసభలో ఒక ప్రశ్నకు శ్రీ ముండస్సెరీ సమాధానం ఇచ్చారు.

ఈ విషయం ఇప్పుడు రెవెన్యూబోర్డు పరిశీలిస్తోందని రెవెన్యూమంత్రి శ్రీ కళ్యాణ వెంకటరావు, శ్రీ బసవ మన్నయ్య ప్రశ్నకు ప్రత్యుత్తరమిచ్చారు.

రాయదురం తాలూకా గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి సంబంధించిన మూడు పథకాలను ప్రభుత్వం మంజూరు చేసిందని, పరిశీలనలో ఉన్న మరో ఐదు పథకాలలో మూడింటిని, రాష్ట్ర విద్యుచ్ఛక్తి సరఫరా మండలి ఏర్పాటయ్యేదాకా వాయిదా వేయడమైందని, మండలి ఏర్పాటైన తరువాత ఈ మూడు పథకాలను అదే పరిశీలిస్తుందని, శ్రీ ఎన్. శేషాద్రి ప్రశ్నకు, రెవెన్యూ మంత్రి శ్రీ వెంకటరావు జవాబు చెప్పారు.

మండలి ఏర్పాటయ్యేదాకా అలా ఆట్లా పడి ఉండాల్సిందేనా? పెటుబడిపై 11% ప్రతిఫలం రావాలని నిర్దేశించే నిబంధనను పాటించకుండా ఉండాలని ప్రభుత్వం సంకల్పించలేదా? అని శ్రీ శేషాద్రి మళ్ళీ ప్రశ్నించగా, మండలి ఏర్పాటయ్యేంతవరకూ, ఆ పథకాలు అట్లా ఉండవలసిందేనని, కనీసం వడీ అయినా గిట్టుబాటు కావాల్సి ఉంది గనుక 11% ప్రతిఫలం రావాలన్న నిబంధనను సడలించే వీలులేదని, రెవెన్యూ మంత్రి చెప్పారు.

బాహుదా నదిపై జలాశయం

మదనపల్లి తాలూకాలో నిర్మాణమవుతున్న పల్లిపట్ల బాహుదా నదిపై రిజర్వాయరు నిర్మాణం సంగతి, ప్రధాన ఇంజనీరు పరిశీలిస్తున్నారని, ఈ పథకానికి రు 8627000 ఖర్చవుతుందని అంచనా వేయడమైందని, ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ టి. గోపాలకృష్ణ గుప్త ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

ఈ పథకానికి రాబోయే [illegible] బడ్జెట్ లో 2 లక్షలు కేటాయించకూడా ఇప్పుడు మరో దీనిని ప్రధాన ఇంజనీరు పరిశీలనకు పంపుతుంటే ఆలస్యమౌతుందనీ, ప్రశ్నించగా ఇంకా లోతైన పరిశీలనకోసం ఇలా నివేదించాల్సివచ్చిందని మంత్రి సమాధానమిచ్చారు.

భద్రాచలం మన్యంలో బీడీల ఫ్యాక్టరీ

భద్రాచలం మన్యప్రాంతంలో బీడీలు తయారుచేసే ఫ్యాక్టరీని నెలకొల్పాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది.

ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీమతి వాణీ రమణారావు ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ సంగతి చెప్పారు.

పర్ణశాలప్రాంతంలో నిరుద్యోగులకు ఉపాధిచూపే నిమిత్తం రు 7500 ఖర్చుతో గోరాడు తుంగచాపలు అల్లే పరిశ్రమ ప్రారంభించేలేదు మైందని భద్రాచలం మన్యంలోని జాగూరు తాలూకాలో ఉప్పూరి సిల్క్ పరిశ్రమను అభివృద్ధిగోసం ఒక ప్రచారకేంద్రాన్ని ప్రభుత్వం నాపించిందని, ఇంకొన్ని పటిష్ఠపరిశ్రమలను ప్రారంభించాలనికూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మంత్రి తెలియపర్చారు.

ఈ ప్రశ్నకు మంత్రి ఇంగ్లీషులో సమాధానం చెప్పగా, తెలుగులో చెప్పాలని ఒక సభ్యురాలు అడిగింది. అంతట మంత్రి, ప్రశ్నలోని ఎ, బి, అనే రెండు భాగాలకు సమాధానమిస్తూ మొదటిభాగమునకు తెలుగు భాషలో 'ఎ, అని పేరుపెట్టారు. రెండవ భాగాని బి', అని అంటూండగా, శ్రీ పిల్లలమర్రి రేచి, తెలుగు భాషలో క్రమంలో ఒకతరువాత ఒకటి వస్తుందా? కాదా అన్నారు.

తెలుగులిపి సంస్కరణకు నిపుణుల సంఘం

అనధికార తీర్మానంపై శాసనసభ అసంపూర్తి చర్చ

హైదరాబాదు, జూలై 1: తెలుగులిపిని సంస్కరించడానికి వినియోగపడే పద్ధతులను సూచించేందుకు నిపుణుల సంఘాన్ని నియమించవలసినదిగా ప్రభుత్వానికి సిఫార్సుచేసే అనధికార తీర్మానంపై శాసనసభలో ఇవాళ కొంత చర్చ జరిగింది.

శ్రీ పప్పూరి రామాచారి ప్రతిపాదించిన అనధికార తీర్మానంలో ఇట్లా ఉన్నది. "ఒకదేశం, లేదా రాష్ట్రం అభివృద్ధి విద్యావ్యాప్తిపై ఆధారపడి ఉంటుంది. విద్యావ్యాప్తి ఎక్కువ కావడానికి తక్కువ ధరలకు పుస్తకాలు పుష్కలంగా లభించడం అవసరం. త్వరగా అచ్చువెయ్యడానికీ, లైనో ప్రింటింగుకూ, టైప్ రైటింగుకూ ఇప్పటి తెలుగుభాషలిపి అంత అనుకూలంగా లేదు. కనుక ప్రింటింగ్, టైప్ రైటింగ్ వంటివాటి సందర్భంలో మదరాసు రాష్ట్రాలలో మాదిరిగా అభివృద్ధిని సాధించడానికి వీలుగా తెలుగుభాషలిపిని సంస్కరించడానికి వినియోగపడే మార్గాలను సూచించేందుకు నిపుణుల సంఘం ఒకదానిని నియమించవలసినదిగా ప్రభుత్వానికి ఈ సభ సిఫార్సు చేస్తోంది."

ఈ తీర్మానంలోని "మదరాసు వంటి ఇతరరాష్ట్రాలలోని ప్రింటింగ్, టైప్ రైటింగ్ అనే మాటలకు బదులు తన ప్రత్యేకతను కోల్పోకుండా, లాయక్‌అయిన, సులభమైన అనే మాటలను చేర్చవలసినదిగా కోరుతూ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఒక సవరణను ప్రతిపాదించారు.

తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ రామాచారి ఇట్లా చెప్పారు: "భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ అన్నివిధాలా ఎన్నతగిన స్థానంలో ఉన్నప్పటికీ విద్యా విషయికంగానూ, సాహిత్య విషయికంగానూ మనం ఇంకా చాలా అభివృద్ధి చెందవలసి ఉన్నది. నిజానికి మన సాహిత్యం వెయ్యి సంవత్సరాల కిందటనే ఉచ్ఛదశనందుకొని-ఇతరరాష్ట్రాలకంటే ఈనాడు మనం వెనుకపడి ఉన్నామేమనవిపిస్తున్నది. ఎందరో రచయితలు తమ గ్రంథాలను ముద్రించుకోలేక పోగా-భారత భాగవతాది ఉద్గ్రంథాలనైనా పునర్ముద్రించుకునే స్థితిలోకూడా లేము. మన పత్రికలు ఇతర భాషా పత్రికల ధరలకంటే అధికం అయినందువలనూ వ్యాప్తికూడా తృప్తికరంగా లేదు. ఇందువల్ల మన విద్యా వ్యాప్తికూడా మందుపడుతున్నదేమోనని అనిపిస్తుంది. ప్రధాన కారణం మన ముద్రణా పద్ధతులు వెనుకపడి ఉండడమే."

"అధునాతన ముద్రణా పద్ధతులకు అనుగుణంగా మనలిపి లేకపోవడమే ఈ విషయంలో మనం వెనుకపడి ఉండడానికి కారణమని తోస్తున్నది. మన లిపి అందమైనదే-దక్కదనదిని. కానీ అది ప్రధానంగా శిలాపత్రాలపైన వ్రాయడానికే-ఆ రూపంలో రూపొందినది. కనుకనే మన అక్షరాలన్నింటినీ వేరు వేరుగా సులువుగా వ్రాయవచ్చు."

"ఇంగ్లీషులో 26 అక్షరాలే ఉన్నవి. తెలుగులో 60 కి తక్కువగానేఉన్నవి. కానీ, తెలుగులో 56 ఉన్నవి. ఈ సంఖ్యను తగిందలేకుండా ఉన్నాము. గుణింతాలనుకూడా చేర్చితే 700 కు పైగా అక్షరాలు ఉంటవి. మనకు ముద్రణా సౌలభ్యంలేకుండా ఇవన్నీ చేస్తున్నవి పీటికి కావలసిన "కాంపోజిటర్ కేస్"కూడా చాలా పెద్దది. ఇన్ని అక్షరాలుఉన్న 'కేస్' నుంచి "కంపోజ్" చెయ్యడానికి ఎంత అనుభవజ్ఞులైనవారికైనా చాలా జాగు, ఇబ్బంది తప్పవు. టైప్‌రైటర్‌కు కీబోర్డును తయారుచెయ్యడంలోనూ కంపోజ్‌చేసే లైనోటైప్ యంత్రానికీ ఇదే ఇబ్బంది. మన అక్షర సౌందర్యానికి ముగ్ధులమై తృప్తిపడి కూర్చుంటే మన సాహిత్యాభివృద్ధి, రచనా సామర్థ్యం దినదినానికీ క్షీణించక తప్పదు.

కొన్నిమార్గాలు

తెలుగు లిపి సంస్కరణకు కొన్ని మార్గాలను సూచిస్తూ శ్రీ రామాచారి ఇట్లా అన్నారు: "అక్షరానికి ప్రక్కన దిర్చుమూ, గుడీ, గుడిదీర్చుమూ ఇచ్చేపద్ధతి ఉంటే మన అక్షరాలసంఖ్య తగుతుంది. వీటిలోనుంచి అవసరమైతే కొన్ని గుర్తులనుకూడా నిర్ణయించుకోవచ్చు. మన అక్షరాలలో పరుమములూ, సరళములూ వేరువేరుగా ఉన్నవి. అరవంలో ఇట్లాలేదు. వారు 'గా'ను 'కా' తోనే సరిపెట్టుకుంటారు. ఇలాగే సంస్కృత శబ్దాలు వ్రాయవలసి వచ్చినప్పుడు స్థిర అక్షరాల ఉపయోగం అవసరం. వీటన్నింటికీ కూడా మనం కొన్నిగుర్తులను నిర్ణయించుకుని భిన్నాక్షరాల సంఖ్యను తగ్గించవచ్చు."

కొత్తకాదు

"లిపి సంస్కరణ మనకు కొత్తకాదు - గతి పయ్యూ పదిహేను పండల సంవత్సరాలలో మన ల

నిర్మాణ కేంద్రంలో ముఖ్య విభాగాలు.

ఓడ గోడలను—[వివిధ భాగాలను కలిపే ప్రయత్నంలో]—పైకి ఎత్తుతున్నారు.



ప్రయాణీకులకోసం సరకుల రవాణాకోసం నిర్మించిన 'అండమాన్' నౌక.



'జల విక్రం' నౌక—సముద్రయానానికి అవసరమైన ఏర్పాట్లుచేస్తున్న తరుణంలో.

విశాఖపట్టణం నౌక నిర్మాణ కేంద్రం

'జలవీర' సముద్రయాన ప్రారంభం: ఇప్పటికి మొత్తం లక్ష టన్నుల ఓడల నిర్మాణం పూర్తి

5 జులై 1958, విశాఖ నౌకా నిర్మాణ కేంద్ర కథలో ముఖ్యఘట్టం—నాడు మరొక నౌక "జలవీర" నిర్మాణం పూర్తిఅవుతుంది—ఆనాటితో, ఈ నౌకా నిర్మాణ కేంద్రంలో [illegible] నౌకల వాహకశక్తి లక్ష టన్ను లవుతుంది.

[illegible] నిర్మాణం భారతదేశానికి [illegible] దశాబ్దంలో అపరి [illegible] తరిగి [illegible]

[illegible] నౌకా నిర్మాణ [illegible] వేదంలో నౌకలు [illegible] సంస్కృతం, పాలి, [illegible] బాహిత్యాలలోనూ నౌకా నిర్మాణ కథలు కానవస్తాయి. పదకొండవశతాబ్దానికి చెందిన 'యుక్తి కల్పతరువు' అనే సంస్కృతగ్రంథంలో 37 రకాల నౌకల నిర్మాణ వివరాలను వివరించారు. ఇటూ అటూ కట్టివున్న చిన్న చిన్న పడవలతో—60 గదులు కలిగి—14 పటిష్ఠమైన భాగాలుగల బహ్మాండమైన ఓడలను తాను చూసినట్లు పద మూనవశతాబ్దంలో మార్కోపోలో వ్రాశాడు. ఈను ఇండియా కంపెనీ భారతదేశానికివచ్చినరోజుల్లో, "భారతీయనౌకలు చెడిపోయి పనికిరాకుండా పోవడమే నేదేలేదు - అవి దెబ్బతిని మూలపడినప్పుడుతప్ప" అని ఆనాటి ఆనాటిపరిస్థితినివర్ణిస్తూ క్లానీ రోబెర్స్ అనే వ్యక్తి వ్రాశాడు.

వాడు విశాఖపైన బాంబులు వేశారు. పని ఆగిపోవలసి వచ్చింది. తీరా 1946 నాటికిగానీ నిర్మాణ ప్రథమదశ పూర్తి కాలేదు.

జలఉష

జూన్ 1946 లో మొదటినౌక "జల ఉష" నిర్మాణారంభం సాగ్యాకొండ. [illegible] మార్చి 1948 లో శ్రీ జవహర్ లాల్ నెహ్రూ జలప్రవేశోత్సవం జరిపారు. 1952 వరకూ జలఉష నాటి నౌకల నిర్మాణమే సాగుతూ వచ్చింది. మార్చి 1952 నుంచీ భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన హిందూస్థాన్ నౌకా నిర్మాణ సంస్థ ఆధ్వర్యాన పని కొనసాగుతున్నది. ఈ సంస్థలో నూటికి 78 వాటాలు భారత ప్రభుత్వంవి—మిగిలినవి సింధియా కంపెనీవి. నిర్మాణకేంద్ర అభివృద్ధికి ప్రథమదశ కార్యక్రమం క్రింద భారత ప్రభుత్వం రూ 2 కోట్లు కేటాయించారు. ప్రస్తుతము ద్వితీయదశ కార్యక్రమం అలోచనలో ఉంది.

ఇంతవరకూ మొత్తం లక్ష టన్నుల బరువు మోయగల నౌకల నిర్మాణము పూర్తి అయింది. లక్ష టన్నులు ఏమంత పెద్ద విషయం కాదు. కానీ 19 ఓడలు ఇక్కడ తయారైనాయి—తీర నౌకలు, పెద్ద సముద్రనౌకలు. మామూలు ప్రయాణాలకు పనికి వచ్చే నౌకలు.

ఇక్కడ కట్టిన ఒక పెద్దనౌక

ఇక్కడనిర్మించిన ఒక పెద్ద నౌక, ఎనిమిదివేల టన్నుల బరువును మోయగలది, 490 అడుగుల పొడవు ఉన్నది. దీనిలో 70 వేల చదరపు అడుగులజాగా ఉంది. అంటే ఒక ఫుట్ బాల్ ఆటస్థలం అంత జాగా. దీనికి మూడువేలటన్నుల ఉక్కు అవసరమైంది. అంటే దాదాపు 860 గుడ్సు రైలుపెట్టెల నిర్మాణానికి సరిపడేది. ఐదువందల టన్నుల కీలపను వాడారు—అంటే 400 గదుల నిర్మాణానికి సరిపడే కలప. 18 మైళ్ళ విద్యుచ్ఛక్తితీగలు, 6½ మైళ్ళ గొట్టాలు, 4 మైళ్ళ ఉక్కుతీగ, ఏడులక్షల కీలు గడియలు ఇందులో వాడారు. యంత్రభాగం ఉండే గది 28 అడుగులఎత్తు 45 అడుగుల వెడల్పు-అంటే ఒక రెండు అంతస్తుల మేడ అంటే. 5 వేల అశ్వశక్తిగల యంత్రం-అరవై [illegible] రైలు ఇంజనుకు తిప్పి లాగడుశక్తి. ఈ ఓడలో 7 వేలటన్నుల బరువును మోసుకెళ్ళవచ్చు (పిల్లలు, పరికరాలు కాక)—అంటే 400 గుడ్సు పెట్టెలు మోసేబరువు.

దాదాపు అట్లాంటి నౌకలను పంథొమ్మిదింటిని ఇక్కడ నిర్మించారు. ప్రస్తుతం నౌకానిర్మాణ కేంద్రం ఉత్పత్తికి విలువ రూ 20 కోట్లు. ఎంతధనం విదేశద్రవ్యం కోసం వ్యయంకాకుండా ఉంటున్నదో చూడండి. మన దేశంలో నే నౌకలను నిర్మించుకోవడంవలన అదా అయ్యే విదేశద్రవ్యం మాట అట్లా వుంచి, మనఓడలు రవాణాల మూలంగా విదేశద్రవ్యాన్ని ఆర్జించగలుగుతున్నాయి. సాధ్యమైనంతవరకూ నిర్మాణ సామగ్రినీ, నౌకల పరికరాలను దేశంలోనే తయారుచేసుకుని, దిగుమతులను తగ్గించుకోవడం జరుగుతున్నది. మిగతా ప్రదేశాలలోలాగా, విశాఖ నౌకా నిర్మాణకేంద్రంలో ఎక్కువ సహాయం లభించలేదు—విశాఖలో జరిగినది, "పని నేర్చుకుంటూ, పని చేయడం" అందుకుతోడు ఆ ధునిక పద్ధతులను అన్నింటినీ ఆకళింపు చేసుకుని అనుసరించాలి.

శిక్షణావసతులు

నిర్మాణశాస్త్ర విషయాలపై మనవాళ్ళు కొందరు విదేశాలలో శిక్షణ పొందివచ్చారు. ఇక్కడ పనిమూలంగా వారి అనుభవజ్ఞానం పెరిగింది. 19 ఓడలను నిర్మించారు. ఆత్మవిశ్వాసం వృద్ధి చెందింది. ప్రస్తుతం నౌకానిర్మాణ కేంద్రంలో శిక్షణకూడా ఏర్పాటు చేశారు. తడవకు 120 మందికి శిక్షణ ఇవ్వగలుగుతున్నారు.

ఇక్కడ పనిచేసే వారికోసం 150 ఎకరాల జాగాపైన ఇళ్ళుకట్టారు—చక్కగా తీర్చిన బాటలతో విశాలమైన రోడ్లతో రెండు వేల కుటుంబాలు నివసిస్తున్నారు. పైద్యశాల, పాఠశాల ఆహారశాల, బస్తీ రాకపోకల్యా లున్నాయి.

'లక్ష టన్నుల' నిర్మాణంలో ఏవిధ చరుగులో నక్కర్లేదు కాని, దాని మూలాన కొంతవరకైనా ఇతరదేశాల పైన ఆధారపడే అవసరం తప్పించుకోడానికైనా ఒక మహా పరిశ్రమకు కొంతగానైనా దోహదం చేసుకోవలిగామనుకోడా-త్వంలో ఈ కేంద్రం మరింతి వృద్ధిచెందుతుంది; ఇదిగాక దేశంలో మరో కేంద్రాన్నికూడా నిర్మించనున్నారు.

పారిశ్రామికాభివృద్ధికి నౌకానిర్మాణ పరిశ్రమ అత్యవసరం. దేశాభివృద్ధి కార్యక్రమంలో నౌకానిర్మాణం ముఖ్యమైనది. ఇక్కడ నిర్మిస్తున్నవి కొన్ని నౌకలే కావచ్చు- కానీ, అవి వాణిజ్య భవిష్యత్తుకు గట్టిపునాదులు. అనేక సముద్ర మార్గాలలో భారతీయ పతాకను ఎగురవేసుకుంటూ మన సొంత నౌకలు తిరగడం మనకు ఆనందం.

"మీ కృషి జయప్రద మగుగాక. మీ పూనిక దేశానికి శ్రేయస్కర మగుగాక" అని పూజ్య బాపూజీ ఈ నౌకా నిర్మాణకేంద్రానికి శంకుస్థాపన చేస్తున్న నాడు శ్రీ వాల్చాంద్ హీరా చంద్‌కు శుభసందేశం పంపించారు. బాపూజీ ఆశీర్వదనానికి అర్హులు మనుతున్నామని ఆనందించ దగిన ముహూర్తం.

నావికా శిక్షణ

చెన్నపట్టణం, జూన్ 30: విశాఖపట్టణంలో మేఖల అనే శిక్షణ నౌకలో తిక్కీగు పొందగోరే అభ్యర్థులను మర్చంటైల్ మెరైన్ ప్రిన్సిపుల్ ఆఫీసరు మద్రాసులో పాతపైకోర్టు భవనాలలోని తమ కార్యాలయంలో 195కి జూలై 8 ఉదయం 11 గంటలకు నిర్ణయిస్తారు.

అభ్యర్థుల వయస్సు 18-25 ఏళ్ళ మధ్య ఉండాలి. పొడుగు 5 అడుగులూ, బరువు 105 పౌనులూ ఉండాలి ఊపిరి తీసేటప్పుడు ఛాతీ 30 అంగుళాలూ, ఊపిరి తీసిన తరువాత 32 అంగుళాలూ ఉండాలి. కనీసం వాళ్ళవి తిరగతి అయినా చదివిఉండాలి. స్వంతి ఖర్చులపై మద్రాసుకు రావలసి ఉంటుంది.

ఎన్నికైన అభ్యర్థులకు డెకిరేటింగులు గానూ, ఇంజిన్ మాంరేటింగులు గానూ శిక్షణ ఇస్తారు. శిక్షణకాలంలో భోజన వసతి ఖర్చులు ఉచితం. అభ్యర్థులు దృఢకాయులై ఉండాలి. పల్లె కుటుంబాలకు చెందిన అభ్యర్థులకూ, ఇంగ్లీషుకానీ హిందీభాషా జ్ఞానంగానీ కలవారికి ప్రాధాన్యమిస్తారు. ఇదివరకే యీ పరీక్షకు హాజరైన వారినీ కాయకష్టానికి అలవాటు పడనివారినీ పరిశీలించరు.

అభ్యర్థులు తమ వయస్సు, అవధి వాలకు సంబంధించిన ఋజువు పత్రాలను దాఖలు పర్చాలి. అభ్యర్థి పడవపడికకు సంబంధించిన యోగ్యతా పత్రాలను పంపాలి. సిఫార్సు పత్రాలు తెచ్చే వారిని ఎంచుకోరు.

దరఖాస్తుకు జవాబు పొందగోరే అభ్యర్థులు తమపాలా బిళ్లలు అంటించి సొంతి చిరునామా వ్రాసిన కవర్లను పంపాలి.

గుడివాడ తాలూకా సైకిలు పందాలు

గుడివాడ, జూన్ 30: పుటగుంటు గ్రామంలో [illegible] పందెములు జరిగినవి. ఆ గ్రామ వాస్తవ్యులు శ్రీ సందూరు బుచ్చి రామానుజాచార్యులు 8 మైళ్ళ దూరాంతరం 8 నిముషములలో సెలుమీద వచ్చి ప్రథమ బహుమతి పొందిరి. ద్వితీయ, తృతీయ బహుమతులు శ్రీయుతులు మేగుగ వెంకటేశ్వర్లు, కొండపల్లి సుబ్బారావులకు లభించాయి. ప్రథమ బహుమతికి ఒక రజతపాత్రి బహూకరించారు. (స్వ.వి.)

ఆయుర్వేద విశ్వవిద్యాలయం

హైదరాబాదులో పట్టాలని విజ్ఞప్తి

హైదరాబాదు, జూలై 1: ఆయుర్వేదమునకు ఒక విశ్వవిద్యాలయాన్ని హైదరాబాదులో ఏర్పాటు చేయించవలసిందిగా, ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి, రాష్ట్రపతికి విజ్ఞప్తి చేసింది. సంస్కృత విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పవలసిందిగా కూడా ఈ మండలి కోరింది.

మండలి అధ్యక్షులైన శ్రీ డి. రంగాచారి అధ్వర్యాన మండలి ప్రతినిధులు రాష్ట్రపతి నివాసానికి వెళ్ళి విజ్ఞాపన సమర్పించారు. ప్రతి రాష్ట్రంలోనూ అష్టాంగ ఆయుర్వేద విద్యాలయాలు, వనమూలికల సేకరణకు ప్రవీణులతో సంఘాలు ఏర్పాటుకావాలని మండలి సూచించింది.

ప్రభుత్వం తన చేతనైనంత సహాయం చేస్తుంది. కాని, వైద్యులు కూడా, ఆయుర్వేదంలో బాగా పరిశోధనచేసి, ఆ వైద్యవిధానాన్ని అభివృద్ధిలోకి తీసుకొనిరావాలని, రాష్ట్రపతి సలహా ఇచ్చారు.

గుడివాడ పురపాలక సంఘసభ్యుని మృతి

గుడివాడ, జూన్ 30: పురపాలక సంఘసభ్యుడు శ్రీ కిలారి నాగభూషణం, 27 వ తేదీ ఉదయం 10 గంటలకు మరణించారు. వీరి భౌతికకాయానికి నివాళులు అర్పించారు. వీరికి 7 గురుపిల్లలు. భార్య ఉన్నారు. గతకొంతకాలం నుంచీ ఈయన అస్వస్థతగా ఉన్నారు. (స్వ.వి.)



వైటోన్
ఆరోగ్యానికి,
ధాతుశక్తివర్ధకానికి,
ఉత్తమమైన పానీయము.
Contact B. S. S. Rao & Co.
GUNTUR-1
VYTONE PRODUCTS,
P.B. 66 MYSORE.
L. R. Swami

ఎక్కువ సొగసైన...
ఒత్తుగావచ్చిన పొడుగైన అందమైన కేశములు!
కాల్గేట్ పెర్‌ఫ్యూమ్డ్ కాస్టర్ హెయిర్ ఆయిల్‌ను రోజూ తలకు రుద్ది రాసుకోండి. అలా చేస్తే, యౌవన కాంతితో దివ్యముగా తళతళ మెరుస్తున్న కేశములు ఒత్తుగా, పొడుగుగా మరియు అందముగా పెరుగుటను చూచుటకు మీరు ఆనందిస్తారు. అందరిప్రశంసలను పొందే టట్టుగా మీ కేశ సౌందర్యానికి వన్నె తెస్తుంది.
ఉల్లాసము కలిగించే సువాసన—
ఇది మీ కుటుంబమునకు నచ్చుతుంది!

కాల్గేట్
పెర్‌ఫ్యూమ్డ్ కాస్టర్
హెయిర్ ఆయిల్
ఎకానమీ సైజు సీసాను కొని మీ డబ్బు ఆదా చేసుకోండి!
CC HO/613



ఎక్కువ పంపులు
ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్ వారి కుల్టీ వర్క్స్‌లో రెండవ స్పన్‌పైప్ ప్లాంట్ స్థాపించబడ్డంతో సాలీనా 60,000 నుంచి 1,50,000 టన్నుల వరకు స్పన్ ఐరన్ పైపుల ఉత్పత్తి పెరుగగలదు. అదనంగా జరుగగల ఈ ఉత్పత్తి వల్ల సాలీనా 8 కోట్ల రూపాయల విదేశ ద్రవ్య మారకం పొంబ్యం ఇండియాకు ఆదా కాగలదు. అత్యధునాతనమైన సాంకేతిక విధానాల వలన రిస్తున్న ఈ యూనిటే ఇండియాలో మొదటి సారిగా 16" నుంచి 27" వరకు వ్యాసం గల ఇనుప పంపులను ఉత్పత్తి చేసింది.
దేశ అవసరాలను తీర్చడానికి
ఇండియన్ ఐరన్ & స్టీల్ కంపెనీ లిమిటెడ్
వర్క్స్: బర్నపూర్ & కుల్టీ
మేనేజింగ్ ఏజెంట్స్:
మార్టిన్ బర్న్ లిమిటెడ్,
12 మిషన్ రో, కలకత్తా
బ్రాంచీలు: న్యూఢిల్లీ · బొంబాయి · కాన్పూరు
IISCO
IIC-68 TG

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha [illegible]
The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S[illegible]